తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 311 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 25 ఫిబ్రవరి 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



# నాలుగు రోజుల్లో కోటెన్నర మంది భక్తులు

జాతరకు నడిచిన
10 వేల ట్రిప్పుల బస్సులు
ప్రమాద వశాత్తూ ఇద్దరు
భక్తులు దుర్మరణం
తిరుగువారం తర్వాత శాశ్వత
ఏర్పాట్లకు ప్రణాళికలు
ప్రెస్ మీట్ లో మంత్రి సీతక్క



ములుగు జిల్లా, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా లోని తాడ్వాయి మండలంలో గల మేడారం జాతర దాదాపు వారం రోజుల నుండి సమ్మక్క సారలమ్మ వైభవాన్ని ప్రపంచ వ్యాప్తంగా తెలిపిన మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజల ఆకాంక్షను దేశవ్యాప్తంగా చాటింది. మిదియ మాత్రమే. దేశంలోనే కాదు ప్రపంచంలోనే అతి పెద్ద జాతర మేడారం జాతర. నాలుగు రోజులలో 1కోటి45 లక్షల మంది భక్తులు వనదేవతలను దర్శించుకున్నారు. అమ్మవార్లను దర్శించు కోవడానికి

మిగతా 2 లో



దేశం నలుమూలలకు తిరుగు ప్రయాణమైన భక్తులు



## ప్రారంభమైన గ్రూప్ 1 రిక్రూట్‌మెంట్ దరఖాస్తు ప్రక్రియ

2 లో..



## రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండేలా దీవించండి: డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

మేడారంలో వనదేవతలకు నిలువెత్తు బంగారం సమర్పణ

2 లో..

వన ప్రవేశం చేసిన

# వన దేవత

రాత్రి 7.27 ని"లకు వన ప్రవేశం చేయడంతో ముగిసిన జాతర





2 లో..

## వీఐపీల డ్రైవర్లకు ఫిట్‌నెస్ పరీక్ష



లాస్య నందిత మృతిపట్ల స్పందించిన మంత్రి పొన్నం

ప్రజాప్రతినిధుల ప్రస్తుత డ్రైవర్ల విషయంలో కీలక ప్రకటన చేసిన మంత్రి

.. వివరాలు 2లో

ప్రశ్నించే గొంతుకలపై ప్రజాపాలన అని

## చెప్పుకుంటూ దాడులు



జర్నలిస్టు శంకర్‌పై దాడిని ఖండించిన బాల్క సుమన్

ఇందిరమ్మ రాజ్యం అంటే ఎన్‌కౌంటర్లు, కాల్చివేతే : సుమన్

సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని బాల్క సుమన్ డిమాండ్

.. వివరాలు 2లో

## ప్రారంభమైన గ్రూప్ 1 రిక్రూట్‌మెంట్ దరఖాస్తు ప్రక్రియ

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సీ) గ్రూప్ 1 రిక్రూట్‌మెంట్ 2024 దరఖాస్తు ప్రక్రియను ప్రారంభమైంది. తెలంగాణ పీఎస్సీ ప్రిలిమినరీ పరీక్ష 2024 మే, జూన్‌లో జరిగే అవకాశం ఉంది. టీఎస్పీఎస్సీ ప్రిలిమినరీ ఎగ్జామ్ 2024 కోసం అధికారిక నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ రిక్రూట్‌మెంట్ పరీక్ష కోసం దరఖాస్తు ప్రక్రియను కమిషన్ ప్రారంభించింది. అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ %ంజూం఍.స్త్రశీజ.అఅ% ద్వారా టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 కోసం దరఖాస్తును చేసుకోవచ్చు. డిప్యూటీ కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, అసిస్టెంట్ లేబర్ కమిషనర్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారితో సహా మొత్తం 563 ఖాళీల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఈ దరఖాస్తులకు అభ్యర్థులందరూ అప్లికేషన్ ఫీజు రూ.200 చెల్లించాలి. పరీక్ష ఫీజు కాకుండా రూ.120 చెల్లించాల్సి ఉంటుంది. అయితే, ప్రభుత్వ ఉద్యోగులు, నిరుద్యోగ దరఖాస్తుదారులందరికీ పరీక్ష ఫీజు మినహాయింపు ఉంటుంది. 26 ఏప్రిల్ 2022 తేదీ నోటిఫికేషన్ నంబర్ 04. 2022 కోసం గతంలో దరఖాస్తు చేసిన, ఫీజు చెల్లించిన అభ్యర్థులు ఈ నోటిఫికేషన్ కోసం మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదు.

## రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండేలా దీవించండి: డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్





తాడ్వాయి, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండేలా దీవించాలని ఆదివాసీ వనదేవతలను కోరినట్లు బహుజన్‌సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆసియాలోనే అతిపెద్ద ఆదివాసీ జాతర తెలంగాణ కుంభమేళా మేడారంలోశనివారం సమ్మక్క-సారలమ్మల గద్దెలను దర్శించుకుని నిలువెత్తు బంగారం సమర్పించారు. బీఎస్పీ అధికారంలోకి వచ్చిన వెంటనే దేశం గర్వించదగ్గ స్థాయిలో మేడారం జాతరను నిర్వహిస్తామని అన్నారు. మేడారం జాతరలో బీఎస్పీ జిల్లా నాయకులు, ఆదివాసీ పూజారులు గిరిజన సాంప్రదాయ పద్ధతిలో ఆయనకు కండువా కప్పి ఘన స్వాగతం పలికారు. అనంతరం గోవిందరాజు, పగిడిద్దరాజుల గద్దెల వద్దకు వెళ్లి మొక్కులు సమర్పించారు.

## ప్రశ్నించే గొంతుకలపై ప్రజాపాలన అని చెప్పుకుంటూ దాడులు




హైదరాబాద్, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం కొనసాగుతుంది అని కాంగ్రెస్ చెప్తోందని, నిజంగానే ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్నారు. బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ ప్రశ్నిస్తే దాడులు, నిర్బంధాలు, ఎదురిస్తే కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. ఆయన శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో నిజంగానే ఇందిరమ్మ రాజ్యం నడుస్తోందని ధ్వజమెత్తారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఎన్‌కౌంటర్లు, కాల్చివేతలు అని తెలిపారు. ప్రశ్నించే గొంతుకలపై ప్రజాపాలన అని చెప్పుకుంటూ దాడులు చేస్తున్నారు. సీనియర్ జర్నలిస్టు శంకర్‌పై కాంగ్రెస్ గుండాలు పథకం ప్రకారం దాడి చేశారు. చంపాలని పాశవికంగా దాడికి పాల్పడ్డారన్నారు. ఇలాంటి పాశవిక దాడిని తెలంగాణ బుద్ధి జీవులు, సమాజంలోని అన్ని వర్గాలు ఖండించాలన్నారు. అక్షరంతో ప్రశ్నిస్తే ఆయుధాలతో దాడి చేయడమే ఇందిరమ్మ రాజ్యమా.. దీనిపై సీఎం రేవంత్ సమాధానం చెప్పాలని బాల్క సుమన్ డిమాండ్ చేశారు. తెలంగాణలో ఎమర్జెన్సీని తలపిస్తోంది: మాజీ ఎమ్మెల్యే ఇది ప్రజా పాలన లాగా లేదు, ప్రతీకారంతో జరుగుతున్న పాలన లాగా కనిపిస్తుందన్నారు మాజీ ఎమ్మెల్యే క్రాంతి . సీఎం రేవంత్‌రెడ్డి తన ప్రమేయం లేకుండా తెలంగాణ వచ్చిందనే ప్రతీకారం ఉన్నట్టు ఉందన్నారు. అనేక మందిపై కేసులు నమోదు చేస్తున్నారని,. ప్రజలు ఇలాంటి దాడులు గమనించాలని కోరారు.

## వీఐపీల డ్రైవర్లకు ఫిట్‌నెస్ పరీక్ష

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): అతిచిన్న వయస్సులో ఎమ్మెల్యేగా గెలిచిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత ఊహించని రీతిలో కారు ప్రమాదానికి గురై మరణించింది. ఈ ఘటన అందరినీ దిగ్భ్రాంతి గురి చేసింది. తన తండ్రి సాయన్న మరణించిన సంవత్సరానికి ఆమె కూడా ప్రాణాలు వదలటం మరింత కలిచివేసింది. అయితే ఈ ప్రమాదానికి కారణం. డ్రైవర్ నిర్లక్ష్యంగా కారు నడపటం, అతివేగమేనని పోలీసులు నిర్ధారించారు. కాగా లాస్య నందిత ఎమ్మెల్యే గెలిచిన తర్వాత ఇది రెండు కారు ప్రమాదం. శుక్రవారం జరిగిన ప్రమాదానికి కారణం డ్రైవర్ ఆకాశే.. అయితే నల్గొండలో జరిగిన బీఆర్ఎస్ సభ నుంచి వస్తున్నప్పుడు ఆకాష్ కారు నడిపించాడు. అప్పుడూ ఓ వాహనాన్ని తప్పించబోయి.. యాక్సిడెంట్ చేశాడు. అయితే ఈ ప్రమాదానికి ఓ వ్యక్తి మరణించినట్లు సమాచారం . అయితే వీటన్నింటినీ పరిగణలోకి తీసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. లాస్య నందిత మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు మంత్రి పొన్నం ప్రభాకర్, ఈ క్రమంలోనే వీఐపీల దగ్గర ఉన్న డ్రైవర్లకు ఫిట్ నెస్ పరీక్ష నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రజాప్రతినిధుల రక్షణ ప్రభుత్వ బాధ్యత అని ఆయన చెప్పుకొచ్చారు. దీంతో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో పాటు.. ప్రజాప్రతినిధుల దగ్గర ప్రస్తుతం ఉన్న డ్రైవర్లుగా పని చేస్తున్న వారికి ఫిట్ నెట్ పరీక్షలు నిర్వహించినున్నట్లు ఆయన వెల్లడించారు.

# 4రోజులలో వనదేవతలను దర్శించుకున్న 1కోటి 45లక్షల భక్తులు




మొదటి పేజీ తరువాయి

ఇంత పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడం ఈ ప్రాంత వాసులుగా మాకు గర్వకారణం. జాతర నిర్వహణకు అత్యధికంగా నిధులు కేటాయించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు సీతక్క. ప్రభుత్వం ఏర్పడిన 75 రోజులు సమయంలో 65 రోజులలో జాతర నిర్వహనకు నిధులు మంజూరు చేయించి వరదల కారణంగా పూర్తిగా నష్టపోయినా మేడారం పరిసర ప్రాంతాలలో అన్ని మరమ్మత్తులు చేయించామన్నారు. ఇరవై శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి జాతరను సక్సస్ చేయడం జరిగిందన్నారు. క్యాబినెట్ లోని అన్ని శాఖల మంత్రులు జాతర నిర్వహణకు సహకరించారని తెలియచేశారు. ఆర్టీసీ సంస్థ ద్వారా మేడారం జాతరకు 10 వేల ట్రిప్పుల బస్సులు నడిచాయని సీతక్క అన్నారు. 13మంది వివిఐపిలు 150 మంది వీఐపీ లు అమ్మవార్లను దర్శించుకున్నారు. ఇద్దరు భక్తులు ప్రమాద వశాత్తూ చనిపోవడం జరిగిందని తెలిపారు సీతక్క. గతంతో పోలిస్తే ఈ జాతర చాలా మెరుగుగా జరిగింది. అమ్మవార్ల వన ప్రవేశానికి వెళ్లే సమయం వచ్చినప్పటికీ ఇంకా భక్తుల రద్దీ కొనసాగుతుంది. జాతరలో ఏమైనా లోపాలు ఉంటే అధికారులతో రివ్యూ నిర్వహించి తిరుగువారం తర్వాత శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తాం. మిసింగ్ క్యాంపుల ద్వారా 5090 మంది భక్తులు తప్పితే 5060 మంది తప్పిపోయిన భక్తులను వారి కుటుంబ సభ్యుల వద్దకు చేర్చడం జరిగింది.

ఇంకా 35 మంది మా దగ్గర ఉన్నారు. జాతర పూర్తైన పది రోజుల వరకు కూడా పారిశుధ్యం పనులు కొనసాగుతుంటాయని తెలిపారు. తక్కువ కాలంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. జాతరకు సహకరించిన పూజారులు, ఆదివాసీలు, అధికారులకు భక్తులకు అందరికీ ఈ సందర్భంగా మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలియచేశారు. జాతరలో ఏమైనా లోటు పాట్లు ఉంటే మినీ మేడారం జాతర సమయానికి శాశ్వత ప్రాతిపదికన పూర్తీ చేస్తామన్నారు. ఈ ప్రాంత బిడ్డగా వచ్చే జాతరకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా ప్రభుత్వం ద్వారా చర్యలు చేపడతాం. బస్సుల సంఖ్య పెంచడం వల్ల బస్సులు కొన్ని సాంకేతిక లోపంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కచ్చితంగా అందరి సూచనలు సలహాలు పాటిస్తాం వచ్చే జాతరలో ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా చూస్తామన్నారు. అవసరమైతే శాశ్వత ప్రాతిపదికన క్యు లైన్లలో టాయిలెట్లు, మాంచి నీరు ఏర్పాటు చేస్తామని మంత్రి సీతక్క తెలియచేశారు.



## అమ్మవార్ల వనప్రవేశం జరగనున్న నేపథ్యంలో పెద్ద సంఖ్యలో చేరుకున్న భక్తులు




ఆసియాలోనే అతిపెద్ద జాతరగా పేరు గాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు దేశం నలుమూలల నుండి భక్తులు పోటెత్తి వచ్చారు. నాలుగు రోజులుగా మేడారం పరిసర ప్రాంతాలు అమ్మవార్ల దర్శనానికి వచ్చిన భక్తులతో కిట కిటలాడాయి. అయితే శనివారం సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లు వనప్రవేశం జరుగుతున్న నేపథ్యంలో అమ్మవార్లను పెద్ద సంఖ్యలో శివసత్తులు, సాధారణ భక్తులు, అధికారులు, ప్రముఖ రాజకీయ నాయకులు దర్శించుకుని వారి మొక్కులను తీర్చుకున్నారు.

## దేశం నలుమూలలకు తిరుగు ప్రయాణమైన భక్తులు







గత మూడు రోజులుగా జాతరకు చేరుకున్న సమ్మక్క - సారలమ్మల భక్తులు కొత్త వరకు శుక్రవారం తిరుగు ప్రయాణం కాగా మరింత పెద్ద సంఖ్యలో అమ్మవార్ల వనప్రవేశం జరగనున్న నేపథ్యంలో మొక్కులు చెల్లించుకొనుటకు జాతరకు నాలుగవ రోజు కూడా చేరుకున్నారు. కాగా మొక్కులు చెల్లించుకున్న భక్తులు తిరిగి వారి వారి స్వగ్రామాలకు తరలి వెళ్తున్నారు. భక్తుల తిరుగు ప్రయాణం సందర్భంగా ఆర్టిసి బస్టాండ్ ప్రాంతంలోని క్యూ లైన్లు నిండిపోయాయి. ఇప్పటి వరకు దాదాపు పదివేల ట్రిప్పుల బస్సులు నదిచినట్లు అధికారులు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన గుడారాలు, టెంట్లు కాళిగా దర్శనమిస్తున్నాయి. తమ యొక్క సామగ్రినీ,పిల్లలను చేతిలో పట్టుకొని తిరుగు ప్రయాణం సాగిస్తున్నారు.

# వన ప్రవేశం చేసిన వన దేవత

మొదటి పేజీ తరువాయి

బుధవారం సారలమ్మ రాక తర్వాత మహాజాతర లాంఛనంగా ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఆ మరుసటి రోజు సమ్మక్కను గద్దెపైకి తీసుకురాగా శుక్రవారం అశేష భక్త జనం వన దేవతలకు మొక్కులు సమర్పించారు. భక్తులు పోటెత్తడంతో మేడారం జన జాతరను తలపించింది. భక్తులు జంపన్న వాగులో పుణ్య స్నానాలు చేసి.. బంగారం తులా భారం, మొక్కులు సమర్పించారు. శనివారం ఇద్దరు తల్లులు నేటి సాయంత్రమే వన ప్రవేశం చేసారు. కన్నెపల్లికి సారలమ్మ, చిలకలగుట్టకు సమక్కలు చేరుకోవడంతో జాతర ముగిసింది. జాతర నేపథ్యంలో భక్తిశ్రద్ధలతో వనదేవతలకు దేశం నలుమూలల నుండి వచ్చిన భక్తులు మొక్కులు చెల్లించారు. ఇవాళ సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులను గద్దెలపై నుంచి ఆదివాసీ పూజారులు వారి వారి ఆలయాలకు తీసుకెళ్లారు. సమ్మక్క ప్రతిరూపమైన కుంకుమభరిణెతో సాయంత్రం ప్రారంభమై సూర్యాస్తమయం తర్వాత పూజారులు రాత్రి 7.27 నిమిషాలకు వన ప్రవేశం చేయడంతో జాతర ముగిసింది.



తీన్మార్
తెలుగు దినపత్రిక

# రైతులు దేశ ద్రోహులా?

రైతులు మరోసారి తమ డిమాండ్లకు దేశ రాజధాని పరిసరాల్లో వీధుల్లోకి రావలసి వచ్చింది. వారి డిమాండ్ల మంచిచెడులను అటుంచితే, ఈ సందర్భంగా రైతుల గురించి ముఖ్యంగా సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విషప్రచారం కొనసాగుతూ ఉండటం దురదృష్టకరం. ఒకప్పుడు దేశానికి అన్నం పెట్టే రైతులను 'జై కిసాన్' అంటూ హీరోలుగా చూసిన దేశంలో నేడు ఖలిస్తాన్ మద్దతుదారులుగా చిత్రీకరించే దుస్థితికి దిగజారడానికి మించిన దేశద్రోహం మరొకటి ఉండదు. నరేంద్ర మోడీ ప్రభుత్వం 2020లో తీసుకొచ్చిన వివాదాస్పదమైన మూడు రైతు చట్టాల పట్ల చెలరేగిన రైతుల ఆగ్రహ జ్వాలలు సుమారు సంవత్సరం పాటు తీవ్ర నిరసనలకు దారితీయగా, స్వయంగా ప్రధాన మంత్రి జోక్యం చేసుకొని, ఆ చట్టాలను ఉపసంహరించుకొంటున్నట్టు పార్లమెంట్ లో ప్రకటించడంతో ఉపశమనం లభించింది. ఈ సందర్భంగా కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ గత మూడేళ్లలో ఆ దిశలో ఎటువంటి ప్రయత్నం జరగకపోవడంతో రైతులు అసహనానికి గురవుతున్నారు. తిరిగి ఇప్పుడు 'చలో ఢిల్లీ' పేరుతో రైతులు ఉద్యమిస్తున్నారు. ఇప్పుడు రైతులు కొత్తగా ప్రభుత్వం ముందుకు ఈ డిమాండ్లు తీసుకురావడం లేదు. ఎన్నికల ముందు ప్రతిపక్షాలు వీరిని రెచ్చగొడుతున్నాయంటూ బాధ్యతా రహితంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. నిజంగా ప్రతిపక్షాలకు అంతటి బలం ఉంటే ఎన్నికల్లోనే తమ ప్రతాపం చూపే ప్రయత్నం చేసేవి గదా! చివరకు కనీసం మద్దతు ధర గురించి కేంద్ర ప్రభుత్వం నియమించిన 'నిపుణుల కమిటీ' సభ్యుడు ఒకరు ఒక టివి చర్చలో ఉద్యమిస్తున్న రైతులను 'దేశద్రోహులు' అని పేర్కొన్నారంటే 'రైతు వ్యతిరేక' వ్యక్తులు లేదా రైతుల సమస్యలపట్ల కనీసం అవగాహనలేని వ్యక్తులు నేడు కీలక స్థలం లో ఉండటంతో పరిస్థితులను అర్థం చేసుకోలేకపోతున్నారు. స్వాతంత్ర్యం తర్వాత ప్రధాని పదవిలో ఉన్నవారిలో కేవలం ఇద్దరు మాత్రమే నిజమైన రైతులు లేదా వారి ప్రతినిధులు ఉన్నారని చెప్పవచ్చు. వారిలో అగ్రనేత చరణ్ సింగ్. ఆయన ప్రధానిగా పార్లమెంట్ ముఖం చూడకుండానే రాజీనామా చేశారు. ఆ తర్వాత హెచ్‌డి దేవెగౌడ 11 నెలలకు మించి పదవిలో ఉండలేకపోయారు. మిగిలిన ప్రధానులు ఎవ్వరికీ రైతుల సమస్యలపట్ల సరైన అవగాహన లేకపోవడంతోనే వారిసమస్యలను కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల దృష్టిలో చూస్తున్నారు. అయితే, ఇందిరా గాంధీ ప్రధాని పదవి చేపట్టగానే మొదటి సారిగా అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు 'ఓ భిక్ష పాత్రతో భారత్ ప్రధాని అమెరికాకు వచ్చారు' అని అక్కడి మీడియా పతాక శీర్షికతో వార్తలు రాయడంతో ఆమె అవమానంగా భావించారు. వెంటనే భారత్‌లో ఆహారోత్పత్తులు పెంచాలని దృఢమైన నిర్ణయం తీసుకొని, ఆహార విప్లవంను పట్టుదలతో సాధించారు. ఈ సందర్భంగా అధిక దిగుబడి వంగడాలు రూపొందించడంలో ఆమెకు బాసటగా ఎంఎస్ స్వామినాథన్ నిలిచారు. ఈ మధ్య ప్రధాని మోడీ దేశ అభివృద్ధికి నాలుగు 'కులాలు' తనకు ప్రధానం అంటూ యువత, మహిళలు, పేదలు, రైతులు అని చెప్పడం ద్వారా రైతుల అభ్యున్నతే తన ప్రాధాన్యతగా వెల్లడించారు. అయితే 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని ప్రకటించిన ప్రధాని ఇప్పుడా విషయం గురించి మాట్లాడటం లేదు. మరోవంక, తన ప్రభుత్వం పట్ల రైతులు ఆగ్రహంతో ఉన్నారని గ్రహించి ఎన్నికలముందు హడావుడిగా చరణ్ సింగ్, స్వామినాథన్‌లకు 'భారత్ రత్న' లను ప్రకటించారు. కానీ రైతుల సమస్యల గురించి పట్టించుకోవడం లేదు. పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని రైతులలో ఇప్పటికీ విశేషమైన ప్రభావం గల చరణ్ సింగ్‌కు 'భారత్ రత్న' ప్రకటించడంతో పార్లమెంట్‌కు సొంతంగా ఎన్నిక కాలేక ఇబ్బందిపడుతున్న ఆయన మనుమడు జయంత్ చౌదరి 'ఇండియా' కూటమి నుండి నిష్క్రమించి 'ఎన్‌డిఏ' కూటమిలో చేరుతున్నట్లు ప్రకటించారు. తద్వారా బిజెపి రాజకీయంగా లోక్‌సభ ఎన్నికలలో ప్రయోజనం పొందే అవకాశం ఉంది. అయితే, కనీస మద్దతు ధరతో పాటు ఇతర డిమాండ్లపై ఇప్పటికి మూడు సార్లు కేంద్ర మంత్రులతో రైతు సంఘాల నాయకులు చర్చలు జరిపినా ప్రయోజనం లేకపోయింది. తమ డిమాండ్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చేందుకు దేశసరిహద్దులను మూసివేస్తూ కంచెలు వస్తున్నట్లుగా ఢిల్లీ చుట్టూ తీవ్రమైన నిర్బంధాలకు దిగుతున్నారు. భారీ ఎత్తున భద్రతా దళాలను మోహరింపచేసి రైతులు కదలకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారు. 2020లో రైతుల మధ్య చీలికలు తీసుకొచ్చి, వారిలో ఖలిస్థాన్ ఉగ్రవాదులు చేరిపోయారంటూ ప్రచారం చేస్తూ ఉద్యమాన్ని అణచివేయడం ప్రభుత్వానికి సాధ్యం కాలేదు. దాంతో ఇప్పుడు ముందుగానే ప్రభుత్వం అప్రమత్తమై రైతులు అసలు ఢిల్లీకి రాకుండా కట్టడి చేసే ప్రయత్నం చేస్తున్నారు. కనీసం మద్దతు ధరను చట్టబద్ధం చేస్తే ఆహార ద్రవ్యోల్బణం పెద్ద ఎత్తున పెరుగుతుందని, ప్రభుత్వంపై రూ. 10 లక్షల కోట్లమేరకు అదనపు వ్యయం అవుతుందని నిరాధారమైన కథనాలు నేడు మీడియాలో వ్యాపిస్తున్నాయి. భారత్ ను 5 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా, ప్రపంచంలో మూడో పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుస్తామని చెబుతున్న ప్రధాని మోడీ రైతులను ఆర్థికంగా బలోపేతం చేయకుండా సాధింపగలరా? 'సబ్ కా సాత్ సబ్ కా వికాస్' తన లక్ష్యంగా ప్రధాని చెబుతున్నారు. దేశ జనాభాలో సగం మంది, అంటే 70 కోట్ల మందికి ఇంకా వ్యవసాయమే జీవనాధారం. వ్యవసాయ కుటుంబాల గురించిన తాజా సర్వే ప్రకారం ఒక్కో కుటుంబం సగటు వార్షిక ఆదాయం రూ. 10,218 మాత్రమే. వారి వ్యవసాయేతర ఆదాయాలను పరిగణనలోకి తీసుకొని పక్షంలో రోజువారీ ఆదాయం రూ. 27 మాత్రమే. అంటే, దేశంలో అత్యంత పేదవారు రైతులే అని గ్రహించాలి. ప్రభుత్వం 23 పంటలకు మద్దతు ధరలు ప్రకటిస్తుంది. వాటిల్లో కేవలం బియ్యం, గోధుమలు మాత్రమే నియంత్రిత మార్కెట్లు ఉన్నాయి. పత్తి, చెరకు, పప్పు ధాన్యాలు పాక్షికంగా కొన్ని రాష్ట్రాలలో ఉన్నాయి. కేవలం 14% మంది రైతులకు మాత్రమే మద్దతు ధర లభిస్తున్నట్లు ప్రభుత్వం పార్లమెంట్‌లో ఇటీవల తెలిపింది. అంటే 86% మంది రైతులు మార్కెట్ దయాదాక్షిణ్యాలపై, పరోక్షంగా కమిషన్ ఏజెంట్‌పై ఆధారపడి ఉన్నారు. ఈ వ్యవస్థ తమకు లాభదాయకంగా ఉంటే నేడు రైతులు వీధులలోకి రావాల్సి వచ్చి ఉండెడిదికాదు. భారత ప్రభుత్వం 'భారతరత్న' ప్రకటించిన స్వామినాథన్ కమిటీ సిఫార్సు లను అనుసరించే మద్దతు ధరను చట్టబద్ధంగా అందించమని కోరుతు న్నాను.

# రైతు బంధు పైసలు స్వాహా....

## ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏఈఓ దివ్య




- రూ.36 లక్షలు రైతుల సొమ్ము స్వాహా
- ఏఈఓ దివ్య నిర్వాకంతో బినామీ ఖాతాల్లోకి పెట్టుబడి సాయం
- 64 మంది రైతులకు అందని సాయం
- మొద్దు నిద్రలో ఉన్నతాధికారులు
- రైతులు ఫిర్యాదుతో చలనం
- ఏఈఓ దివ్య సస్పెండ్
- జిల్లా వ్యవసాయ శాఖ ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నట్లా లేనట్లా జిల్లా ప్రజలు




**- తప్పుడు సర్టిఫికెట్ తో మరో ఏఈఓ....ఆరోపణలు**
**- తీన్మార్ న్యూస్ ప్రత్యేక కథనం....త్వరలో**

గద్వాల, ఫిబ్రవరి 24(తీన్మార్ న్యూస్): జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం బలిగేర ఏఈఓ దివ్య 64 మంది అర్హులైన రైతులకు చెందిన బ్యాంకు ఖాతాల వివరాలు వ్యవసాయ శాఖకు పంపకుండా బినామీ బ్యాంక్ ఖాతాలు పంపి రూ.36 లక్షలు కాజేసింది.




రైతులకు అందాల్సిన రైతుబంధు సాయం బినామీ ఖాతాల్లో జమ అయ్యేలా చక్రం తిప్పారు. దాదాపు 64 మందికి సంబంధించిన రూ.36 లక్షలను పక్కదారి పట్టించారు. బాధిత రైతు ఫిర్యాదుతో అధికారి వ్యవహారం వెలుగుచూసింది. గట్టు మండలం బలిగేర ఏఈవోగా పనిచేసిన దివ్య ప్రస్తుతం మాచర్ల వ్యవసాయ విస్తరణ అధికారిగా కొనసాగుతున్నారు.

బలిగేరలో పనిచేసే సమయంలో 64 మంది అర్హులైన రైతులకు చెందిన బ్యాంకు ఖాతాల వివరాలు వ్యవసాయశాఖకు పంపకుండా బినామీ రైతుల ఖాతాలు పంపారు. దీంతో రైతుబంధు నిధులు సుమారు రూ.36 లక్షలు ఇతరుల ఖాతాల్లో జమ అవుతున్నాయి. అసలు రైతులు మాత్రం తమకు సాయం నిధులు జమకావడం లేదన్నా ఎవరూ పట్టించుకోలేదు. బలిగేరికి చెందిన ఓ రైతు రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడంతో జిల్లా అధికారుల్లో చలనం వచ్చింది. రికార్డుల్లో పాస్‌బుక్ నంబర్లు సరిగా ఉన్నా నగదు ఇతరుల ఖాతాల్లో పడుతున్నట్టు గుర్తించారు. బాధ్యురాలైన దివ్యను సస్పెండ్ చేశారు. ఈ ఘటనపై విచారణ కొనసాగుతున్న సమయంలోనే మరో వ్యవసాయ విస్తరణ అధికారి తప్పుడు సర్టిఫికెట్‌తో ఉద్యోగంలో చేరగా ఈ విషయం బయటపడటంతో ఉద్యోగి రాజీనామా చేసినట్టు తెలిసింది.

# వీడ్కోలు సమావేశం




రాజాపేట, ఫిబ్రవరి 24(తీన్మార్ న్యూస్): రాజపేట మండలంలోని శ్రీ సరస్వతి జూనియర్ కళాశాలలో ఇంటర్ సీనియర్ విద్యార్థులకు శనివారం వీడ్కోలు సమావేశం స్థానిక శ్రీ సరస్వతీ జూనియర్



కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ సోమసాని సురేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరస్పాండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు జీవితంలో తమకంటూ ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్య క్రమంలో విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు గుర్రం పాండు, నగేష్,కృష్ణ, రవి ,శ్రీను, పునరాజ్, మాధురి, కరుణాకర్, అనిల్, ప్రశాంత్, శ్రావణ్, లావణ్య,విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల పట్టాలు మంజూరు చేయాలని ఆర్డీవోకి వినతి



కంఠేశ్వర్: ఇండ్లు ఇళ్ల స్థలాల సాధన కమిటీ ఆధ్వర్యంలో అర్హులైన ప్రజలందరికీ ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఆర్డీవో కి వినతిపత్రం శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా ఇండ్లు ఇళ్ల స్థలాల సాధన కమిటీ అధ్యక్షులు ధ్యారంగుల కృష్ణ మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలో నిజామాబాద్ ఉత్తర మండల పరిధిలో సర్వేనెంబర్ 171,172 లలో గల ప్రభుత్వ భూమిలో గత ఏడాదిన్నరగా స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు, పలుమార్లు కనీస మౌలిక వసతులు త్రాగునీరు, కరెంటు సౌకర్యం అధికారులకు విన్నవించడం జరిగిందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇళ్ల స్థలాల పేదలను నిర్లక్ష్యం చేసిందని, కనీసం కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో నైన నిరుపేదలకు ఇండ్ల పట్టాలు ఇచ్చి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని కోరారు, అధికారులు స్పందించి ఇండ్ల పట్టాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇండ్లు ఇండ్ల స్థలాల సాధన కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు గట్ల గంగాధర్, రామచందర్, పొడి శెట్టి లావణ్య, వి.మీరా, స్వప్న, మునవర్, మంజుల, రహమత్, భాస్కర్, రహేనబి, అంజయ్య, సుబ్బలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

పెబ్బేరు, ఫిబ్రవరి 24(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలంలోని రంగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆయా ఉపాధ్యాయ బాధ్యతలను నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

అనంతరం జరిగిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయారాములు మాట్లాడుతూ ఉపాధ్యాయుని పాత్ర క్లిష్టమైనదని, సమాజాభివృద్ధికి కీలకమని, నేటి విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయ వృత్తి గొప్పదనాన్ని తెలుసుకుంటారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం వేనాచారి, గోవర్ధన్ రెడ్డి, రాంప్రసాద్, పి.భాస్కర్, ఎంఎన్ విజయకుమార్, రాజశేఖర్



గౌడ్,నరేందర్ గౌడ్, మల్లికార్జున్, నాగన్న, వరలక్ష్మి, ఇందిరా, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ఉన్న అంతర్గత కలలను బహిర్గతం

**- చేయడానికి వార్షికోత్సవాలు ఉపయోగపడతాయి**

**- ఎంఈఓ కృష్ణ**



తుర్కపల్లి, ఫిబ్రవరి 24(తీన్మార్ న్యూస్): తుర్కపల్లి మండలం, పల్లెపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి సహకారంతో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిగా ఎంఈఓ కృష్ణ హాజరు అయి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న అంతర్గత కలలను బహిర్గతం చేయడానికి వార్షికోత్సవాలు ఉపయోగపడతాయని అన్నారు. సమాజానికి బడికి సత్సంబంధాలు ఏర్పడతాయని అన్నారు. పాఠశాలలో జరిగే కార్యక్రమాలపై తల్లిదండ్రులకు అవగాహన కలుగుతుందని అన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి వార్షికోత్సవాలు దోహదపడతాయని అన్నారు. దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో వార్షికోత్సవాలు నిర్వహించడం హర్షనీయమని అన్నారు. అనంతరం ముఖ్య అతిథులను, పాఠశాల పూర్వ ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మోహన్ బాబు నాయక్, ప్రధానోపాధ్యాయురాలు వీణ, ఉపాధ్యాయులు ఎలుగల సుభాషిని, జయలక్ష్మి, మంజుల, హారతి, బాలకృష్ణ, మండల నోడల్ ఆఫీసర్ మాలతి, పూర్వ ఉపాధ్యాయులు శోభారాణి, అజీమా, వెంకటేశం, నాగరాజు, శ్రీశైలం, నాగిరెడ్డి, పరమేశం, దేవేంద్ర, వీణ, స్వరూప, ఎస్ఎంసి చైర్మన్ పోచమల్లు, డిసిసి ఉపాధ్యక్షుడు ఏలగల రాజయ్య, మాజీ ఉపసర్పంచ్ దేశపాండే లక్ష్మి, వార్డు సభ్యులు, గ్రామస్తులు రాళ్ల బండి సుగ్రీవ చారి, జాగిలాపురం సతీష్, బాలకృష్ణ ,బాల గురువు, శ్రీనివాస్, బాలయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# వీధిలైట్లు పెడుతూ విద్యుత్ షాక్కు గురై యువకుడు మృతి



టేక్మాల్, ఫిబ్రవరి 24(తీన్మార్ న్యూస్): గ్రామంలో వీధిలైట్లు పెడుతూ విద్యుత్ షాక్కు గురై యువకుడు మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా, టేక్మా ల్ మండలం, సంగ్యా తండాలో శనివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం సంగ్యాతాండకు చెందిన నరేష్ 22 గ్రామంలోని స్తంభాలకు వీధిలైట్లు బిగిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి షాక్కు గురై పడిపోయాడు. అంబులెన్స్ లో మెదక్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామం లోని స్తంభానికి 11 కెవి తో పాటు ఎల్ టి లైన్ ఉండడంతో ఎల్సి తీసుకున్నారని పంచా యతీ కార్యదర్శి సందీప్ రెడ్డి చెప్పడంతో నరేష్ వీధిలైట్లు పెట్టడానికి నిచ్చెన సహాయంతో స్తంభం ఎక్కడంతో షాక్ కొట్టి మృతి చెందాడని మృతుని తండ్రి పడిత్యా నాయక్ ఆరోపిస్తున్నారు.



# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

**- కాంగ్రెస్ నాయకులు కునూరు సాయికుమార్ గౌడ్**



నకిరేకల్ ప్రతినిధి, ఫిబ్రవరి 24(తీన్మార్ న్యూస్): నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదివారం జాబ్‌మేళాను నిర్వహిస్తున్నామని, మేళాను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కునూరు సాయికుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ జాబ్‌మేళా ద్వారా సుమారు 10 వేల మంది నిరుద్యోగులకు వివిధ పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలో విద్యావంతులైన నిరుద్యోగులు వేలాది మంది ఉన్నారన్నారు. ఉద్యోగ అవకాశాలు లేకపోవడం వల్ల తీవ్ర నిరాశ చెందుతున్న విషయాన్ని గమనించి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ద్వారా 10వ తరగతి పూర్తిన చేసిన వారితో పాటు బీఈ, బీటెక్, ఎంబీఏ, ఎంసీఏ, బీఫార్మసీ, ఐటీఐ, పీజీ ఫ్రెషర్స్‌కు 60 కంపెనీలతో పాటు ప్రసిద్ధిగాంచిన ఫార్మా కంపెనీల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఏటా ఈ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



నేరేడుచర్ల, ఫిబ్రవరి 24(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు పినాకిల్ స్కూళ్లలో స్వపరిపాలన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులుగా అధికారులుగా ప్రజాప్రతినిధులుగా వేషధారణలతో పాత్రలు పోషిస్తూ ఆనందోత్సాహాలతో ఒకరోజు పరిపాలకులుగా నటించి మెప్పించారు వివిధ హెూదాల్లో పనిచేస్తూ ఎదుర్కొంటున్న సవాళ్లను స్వయంగా స్వానుబవంతో తెలుసుకున్నారు. మరియు పినాకిల్ స్కూల్ ప్రిన్సిపాల్ మదర్ మాట్లాడుతూ పిల్లల్లో స్నేహభావం పెద్దల పట్ల గౌరవం తల్లిదండ్రులు మరియు ఇతరుల మధ్య కమ్యూనికేషన్ స్కిల్స్ విద్యార్థులకు జ్ఞానము చాలా ముఖ్యమని తెలిపారు. ఒక్కరోజు ప్రజాప్రతితులుగా రైతులుగా టీచర్లుగా విద్యార్థులు వేషధారణ ధరించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ బట్టు మధు మాట్లాడుతూ విద్యార్థుల మన దేశానికి రాష్ట్రానికి యువత చాలా ప్రాముఖ్యత పలు అంశాలపై అవగాహన, జ్ఞానం మంచి లక్షణాలు పెంపొందించుకోవాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులుగా ఐ చక్రవర్తి సీఎంగా ఎస్ డి యూనస్ కలెక్టర్ గా ఎస్.కె సైదాబి, ఎమ్మెల్యే డి భరత్, ఎం ఈ ఓ ఎన్ సంజన, మున్సిపల్ చైర్మన్ బి అనిత, జాయింట్ కలెక్టర్ ఎమ్ అమృత, ఎం డి ఓ పి రేవతి, తాసిల్దార్ శ్రీలక్ష్మి, ఎస్సై ఆర్ అంజి, కౌన్సిలర్ లోకేష్, మేకల మణికర్ణిక, పాత్రలు పోషించి అలరించారు. ఉపాధ్యాయులుగా విద్యార్థిని విద్యార్థులు పాత్రలతో ఉల్లాసంగా బోధించారు ఇట్టి కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, వై నరస కుమారి, పి పద్మావతి, ఎం సైదులు, రషీద్ ఆర్ శౌరి, కె వెంకటేశ్వరరావు ఏ అన్నపూర్ణ, ఎన్ నరసింహారావు పి కళ్యాణి, బి భవాని కృష్ణ ప్రసాద్, కె శ్రీనివాసరావు, స్రవంతి కల్పన శ్రీనివాస్ రెడ్డి, జి నగేష్, లాల్ సాహెబ్, విజయలక్ష్మి, సరస్వతి, వెంకటేశ్వర్లు, సిబ్బంది, మరియు పినాకిల్ స్కూల్ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడా స్ఫూర్తితో లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలి

**- ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి**

పెబ్బేరు, ఫిబ్రవరి 24(తీన్మార్ న్యూస్): విద్యార్థులు క్రీడా నైపుణ్యాన్ని పెంచుకుంటూ దేశ ఔన్నత్యానికి పాటుపడాలని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి అన్నారు. సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్న మాంటిసోరి పాఠశాల విద్యార్థులకు శనివారం ఎస్ఐ ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా మల్లారెడ్డి గూడెం మండలంలోని చింతలపాలెం గ్రామంలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో పాల్గొన్న రిషిత,అశ్విని వనపర్తి జిల్లాకే అభినందనీయమన్నారు. చదువుతో పాటు క్రీడాల్లో రాణించి వారి లక్ష్యాన్ని నెరవేర్చుకునే విధంగా కృషి చేయాలన్నారు.



ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్ర గౌడ్, పిఈటీ మహేష్, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తుంది

**- కాంగ్రెస్ నాయకులు బి.రాంచంద్రారెడ్డి**

పెబ్బేరు, ఫిబ్రవరి 24(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో ఉపాధి హామీ నిధులు రూ.20 లక్షలతో చేపట్టనున్న సీసీ రహదారి నిర్మాణ పనులను శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.రాంచంద్రారెడ్డి ప్రారంభించారు. వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశాల మేరకు రహదారి పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈ రమేష్ నాయుడు, పంచాయతి కార్యదర్శి రాకేష్,కాంగ్రెస్ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, సాయిరెడ్డి, కావలి చిన్నోడు, దాది శేఖర్, దాది రాముడు, మాజీ సర్పంచ్ హనుమన్న, మన్యం, రాంపోగు ఆంజనేయులు, చిన్న కిష్టన్న, సర్వర్, తదితరులు పాల్గొన్నారు.



# బీసీల రాజకీయ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి

**- బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**

పాలకవీడు, ఫిబ్రవరి 24(తీన్మార్ న్యూస్): జనాభాలో 506% గా ఉన్న బీసీలకు చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ కన్వీనర్ ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. శనివారం నాడు ఆయన పాలకవీడు మండల కేంద్రంలో బీసీ ముఖ్య నాయకులతో కలసి పాత్రికేయులతో మాట్లాడుతూ జనాభాలో 12 శాతం ఉన్న ఎస్సీలకు రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించారని, అలాగే గిరిజనులకు కూడా రాజకీయ రిజర్వేషన్ ఉన్నదని, మరి 56% గా ఉన్న బీసీలకు ఎందుకు చట్టబద్ధత కల్పించడం లేదని, ఆయన ప్రశ్నించారు. కేవలం బీసీల మధ్య ఐక్యత లేకపోవడం వల్లనే ఇలా జరుగుతుందని, ఐక్యత ఎంతో అవసరం అనే విషయాన్ని బీసీలంతా గుర్తెరగాలని స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా అసెంబ్లీలలోను పార్లమెంట్లోనూ బీసీలకు ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ, రాజకీయ రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధించకపోవడం విడ్డూరంగా ఉందని, ముఖ్యంగా స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఈనాటి వరకు అధికారంలో ఉన్న పాలకులకు బీసీల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేకపోవడం మరో కారణమని, బీసీలకు ఎన్నికల సందర్భంగా కొన్ని తాయిలాలు ప్రకటించి, వారికి కొన్ని భ్రమలు కల్పించి ఓట్లు వేసుకొని



అధికారాన్ని అనుభవిస్తున్నారని ఇప్పటికైనా బీసీలు, కళ్ళు తెరవాలని, బీసీలకు పాలకులు చేస్తున్న మోసాలు గుర్తించి వారికి తగు గుణపాఠం నేర్పాలని, ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ జన గణన చేపట్టాలని నిర్ణయించడం హర్షించదగ్గ పరిణామం అని సాధ్యమైనంత తొందరగా బీసీ జన గణన చేపట్టి ఏ కులం యొక్క జనాభా ఎంత ఉందో ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా అంతే దామాషా పద్ధతిలో అందించి బీసీల అభ్యున్నతికి ప్రభుత్వాలు తోడ్పడాలని ఆయన కోరారు

ఆయన వెంట బీసీ సంక్షేమ సంఘం పాలక వీడు మండల అధ్యక్షుడు పేరూరి నాగయ్య, బీసీ సంక్షేమ సంఘం నాయకులు రావుల సత్యం, బొల్లగాని సుబ్బు గౌడ్, తదితరులు ఉన్నారు.

# తహసీల్దార్ ను మర్యాద పూర్వకంగా

## కలిసిన కాంగ్రెస్ నాయకులు


యాచారం, ఫిబ్రవరి 24(తీన్మార్ న్యూస్): యాచారం మండల, తహసీల్దార్ గా నూతన భాద్యతలు చేపట్టినటువంటి అయ్యప్ప ని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, మల్కీజ్ గూడ గ్రామ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దేరంగుల పాండు తో కలసి వెళ్లి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు. అదేవిధంగా యాచారం మండలం లో ఉన్నటువంటి భూమి సమస్యలు సత్వరమే పరిష్కరించాలని, ఆన్లైన్ రికార్డు లో లేనటువంటి భూములను ఆన్లైన్ రికార్డు లోకి చేర్చాలని, భూమి ఆన్లైన్ లో లేనటువంటి రైతులు చాల ఇబ్బందులు పడుతున్నారని కనీసం వారికీ ప్రభుత్వ రైతుబంధు కూడా రావడం లేదని తెలియజెప్పారు. మండలం లో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరడమైనది. దీనికి తహశీల్దార్ సానుకూలంగా స్పందించి త్వరలోనే ప్రభుత్వం నుండి ధరణి గురించి మార్పులతో కూడిన ఆర్డినెన్స్ రాగానే అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



# కాంగ్రెస్ మరో రెండు పథకాలకు శ్రీకారం

**- 500 కె గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల కరెంటు బిల్లు ఫ్రీ**

**- మలిదశ ఉద్యమకారుడు కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు**



పెబ్బేరు, ఫిబ్రవరి 24(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలో శనివారం ఓ ప్రకటన ద్వారా విలేకరులకు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ మరో రెండు పథకాలు శ్రీకారం కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుంది చెప్పిన మాట నిలబెట్టుకునే ప్రభుత్వం మాది మాటలతో గారడి చేసే ప్రభుత్వం బిఆర్ఎస్ అని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ నాయకులు.మండ్ల దేవన్న నాయుడు తెలిపారు. ప్రజా పాలన ఇది కాంగ్రెస్ పాలన ప్రజల వద్దకి అందించే పాలన మరో వారం రోజుల్లో 500 రూపాయలకు గ్యాస్ పంపిణీ గృహ జ్యోతి ఉచిత కరెంటు బిల్లు ఈ పథకానికి నగదు బదిలీ విధానం అమలు చేయాలని ప్రభుత్వం శ్రీకారం చుట్టన ఉన్నది సిలిండర్ తీసుకున్నప్పుడు మొత్తం ధర చెల్లించాల్సి ఉంటుంది ఆ తర్వాత 500 ఫోను మిగతా మొత్తాన్ని సబ్సిడీ రూపంలో లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు తెల్ల రేషన్ కార్డు ఉండి ప్రజా పాలనలో అప్లై చేసుకున్న వారికి ఈ స్కీమ్ వర్తిస్తుందని అన్నారు.

# కన్నుల పండుగగా రాములోరి చక్రతీర్థం

**- వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు..**

**- వన విహారం చేసిన దేవతామూర్తులు..**

డిచ్ పల్లి: ఉమ్మడి జిల్లాలోనే ప్రసిద్ధి పొందిన డిచ్పల్లి ఖిల్లా రామాలయ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం సీతారామచంద్రులకు చక్రతీర్థం కార్యక్రమం అత్యంత కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం సీతాసమేతంగా స్వామివారు వన విహారం చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, నిత్యహెూమం, అవభృతస్నానం నిర్వహించారు. ఆ తర్వాత చక్రతీర్థంను ఆశేష భక్తజనం మధ్య విశేషంగా నిర్వహించారు. సాయంత్రం గజసేవ, నివేదన, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ వంటి కార్యక్రమాలను నిర్వహించారు. మండలం నుంచే కాకుండా జిల్లాలోని వివిధ ప్రాంతాలను భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా అంగడి మాముళ్లలో జరిగిన జాతరకు భక్తులు తండోపతండాలు వచ్చారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం ఏర్పాటు చేశారు. జాతరలో తినుబండారాల దుకాణాలు, ఆటవస్తువు దుకాణాలు వెలిశాయి. పలువురు ఉయ్యాయలు ఊగుతూ ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఖిల్లారామాలయ చైర్మన్ జంగం శాంతయ్య, ఆలయ కమిటి సభ్యులు గడ్డం నర్సారెడ్డి, సున్నం పోశెట్టి, సూరమాధురి, ఆసది జితేందర్, తాజా మాజీ సర్పంచి గడ్డం రాధకృష్ణారెడ్డి, బూస సుదర్శన్, ఎజీ దాసు, విండోమాజీ చైర్మెన్ గజవాడ జైపాల్, వీడిసి కోశాధికారి తోట చిన్నసాయిలు, వారాల సాయిలు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్తుల జాబితాను సమర్పించండి

**- మెట్రో కొత్త మార్గాలకు త్వరలో శంకుస్థాపన**
**- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, జీహెచ్ఎంసీపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి**



హైదరాబాద్: హైదరాబాద్‌లో విలువైన ప్రభుత్వ ఆస్తుల జాబితాను సమర్పించాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. నగరంలో ఏవైనా ప్రారంభోత్సవాలు ఉంటే వాటిని వారం రోజుల్లో నిర్వహించుకోవాలని సూచించారు. మెట్రో కొత్త మార్గాలకు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్టు ఆయన వెల్లడించారు. హైదరాబాద్ వాటర్ వర్క్స్, జీహెచ్ఎంసీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ తదితర అంశాలపై శుక్రవారం రాత్రి హెచ్ఎండీఏ కార్యాలయంలో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షలో సీఎం పాల్గొని పలు ఆదేశాలను జారీ చేశారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో భవనాల అనుమతులకు సంబంధించిన దస్త్రాలు స్పష్టంగా ఉండాలని సూచించారు. చాలా భవనాల అనుమతులకు సంబంధించిన ఫైళ్లు కనబడటం లేదని తెలిపారు. ఆన్‌లైన్‌లో లేకుండా ఇష్టారీతిగా పర్మిషన్లు ఇచ్చినట్టు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈ క్రమంలో 15 రోజుల్లో హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీలో విజిలెన్స్ దాడులు జరుగుతాయంటూ ఆయన హెచ్చరించారు. ఇష్టానుసారంగా వ్యవహరించిన ఉద్యోగులు ఇంటికి పోతారని తెలిపారు. ఆన్‌లైన్‌లో లేకుండా ఇచ్చిన అనుమతుల జాబితాను తయారు చేయాలంటూ సూచించారు. హెచ్ఎండీఏ వెబ్‌సైట్ నుంచి చెరువుల ఆన్‌లైన్ డేటా ఎందుకు డిలీట్ అవుతుందంటూ ప్రశ్నించారు. మొత్తం 3,500 చెరువుల టేడా ఆన్‌లైన్ ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. ఆక్రమణలకు గురి కాకుండా చెరువుల వద్ద సీసీ కెమెరాలను తక్షణమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో పిల్లల కోసం ప్రత్యేక క్రీడా మైదానాలను ఏర్పాటు చేయాలంటూ సీఎం ఈ సందర్భంగా సూచించారు. కొత్తగా ఏర్పడిన 85 మున్సిపాల్టీల్లో కమిషనర్లు లేకపోవడం ఏంటని నిలదీశారు. ఈ విషయంపై ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రామకష్ణారావుతో రేవంత్ ఫోన్‌లో మాట్లాడారు. ఆయా మున్సిపాల్టీల్లో కమిషనర్లుగా గ్రూప్ 1 అధికారులు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన్ను ఆదేశించారు. మున్సిపల్ వర్కర్లకు ప్రమాద బీమా కల్పించడంపై అధ్యయనం చేయాలన్నారు. జీహెచ్ఎంసీలో వయస్సు పైబడిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం ఇవ్వాలని అన్నారు. ఆస్తి పన్ను మదింపు కోసం డ్రోన్ కెమెరాను ఉపయోగించడంపై అధ్యయనం చేయాలని సూచించారు. హైదరాబాద్‌లో ప్రయివేటు సెక్టార్‌లో మల్టీ లెవల్ పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని కోరారు. ఉదయమే లేచి కాలనీల్లో జోనల్ కమిషనర్లు పర్యటించాలనీ, అలా పర్యటించని వారు ఇంటికి పోవచ్చని హెచ్చరించారు. కుర్చీల్లో కూర్చునే పోస్టులు కావాలంటే ఇస్తామంటూ వారిని హెచ్చరించారు. న్యూయార్క్ టైమ్ స్క్వేర్ తరహాలో హైదరాబాద్‌లో వీడియో ప్రకటనల బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. వీధి దీపాల మెరుగుదలకు చర్యలు తీసుకోవాలనీ, బహుళ ఉపయోగ టవర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌కు తాగు నీటి కొరత లేకుండా చూడాలనీ, స్థానిక చెరువులను స్టోరేజీ ట్యాంకులుగా ఉపయోగించుకోవాలని సూచించారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ, రంగనాయక సాగర్‌ల నుంచి హైదరాబాద్‌కు తాగునీరు సరఫరా అయ్యేలా చూడాలన్నారు. ఇందు కోసం అవుటర్ రింగ్ రోడ్డు బయట ఉన్న చెరువులను క్లస్టర్లుగా విభజించాలని సూచించారు. వచ్చే 50 ఏండ్ల వరకు తాగునీటి అవసరాల కోసం ప్రణాళికలు రూపొందించాలని సీఎం ఈ సందర్భంగా ఉన్నతాధికారులను ఆదేశించారు. సమీక్షలో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉన్నతాధికారులు దానకిశోర్, అమ్రాపాలి తదితరులు పాల్గొన్నారు.

# యువ రైతు శుభకరణ్‌సింగ్ హత్యకు నిరసన

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దహనం**
**హర్యానా సీఎం, హోంమంత్రి రాజీనామా చేయాలి : ఎస్‌కేఎం**



హైదరాబాద్: యువ రైతు శుభకరణ్‌సింగ్ హత్యకు నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) ఆధ్వర్యంలో కేంద్ర, హర్యానా రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దహనం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఎస్‌కేఎం రాష్ట్ర కన్వీనర్లు టి. సాగర్, ఉపేందర్‌రెడ్డి, మామిడాల బిక్షపతి, జక్కుల వెంకటయ్య, ఝాన్సీ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్‌రాములు, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, హర్యానా సీఎం, రాష్ట్ర హోంమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, అనిల్ విజ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.
పంజాబ్ బార్డర్‌లో కేంద్రం, హర్యానా రాష్ట్ర బీజేపీ ప్రభుత్వాలు శుభకరణ్‌సింగ్‌ను క్రూరంగా హత్య చేశాయని ఆరోపించారు. బాధ్యులైన వారిపై హత్యానేరం మోపాలని డిమాండ్ చేశారు. రైతులపై పెట్టిన కేసులను ఎత్తేయాలని కోరారు. శుభకరణ్ స్ఫూర్తితో రైతు పోరాటాన్ని తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. రైతుల నిరసన స్థలంలో ట్రాక్టర్లను పోలీసులు ధ్వంసం చేశారన్నారు.
రైతులను చంపి, గాయపరిచినందుకు, నిరసన స్థలంలో అనేక ట్రాక్టర్లను ధ్వంసం చేసినందుకుగానూ పంజాబ్ ప్రభుత్వానికి, హర్యానా పోలీసులకు వ్యతిరేకంగా సెక్షన్ 302 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కాల్పులు, ట్రాక్టర్లకు జరిగిన నష్టంపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అలాగే మృతుని కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. పాడైన 100 ట్రాక్టర్ల మరమ్మత్తు ఖర్చులు ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం దిగి రాకపోతే ఫిబ్రవరి 26న జాతీయ రహదారులపై ట్రాక్టర్లు, వాహనాల ర్యాలీలు నిర్వహిస్తా మన్నారు. తెలంగాణ రాష్ట్రం లో జరిగే ఆందోళనలో పార్టీల కతీతంగా రైతులు, ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు.
కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శులు మూఢ్ శోభన్, బొంతు రాంబాబు, బాబు, చుక్కయ్య, బ్రహ్మం, కందుకూరి జగన్ (వ్యవసాయ కార్మిక సంఘం), పద్మ, అరుణ(ఐఎఫ్‌టీయు), అనగంటి వెంకటేశ్ (డీవైఎఫ్ఐ), మహేష్ (పీడీఎస్‌యూ) తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై కాల్పులకు నిరసన దిష్టిబొమ్మలు దహనం

హర్యానా, పంజాబ్ సరిహద్దుల్లో రైతులపై హర్యానా పోలీసులు జరిపిన కాల్పులు, దాడులపై రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం రైతు, ప్రజాసంఘాలు, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బ్లాక్ డేగా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. బీజేప ప్రభుత్వ దిష్టిబొమ్మలు దహనం చేశారు. హైదరాబాద్ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ సీఐటీయూ ఆటో స్టాండ్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కేంద్ర హౌం మంత్రి అమిత్ షా, హర్యానా సీఎం దాడులకు బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. షాపూర్ నగర్ సీఐటీయూ కార్యాలయం దగ్గర నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. కూకట్‌పల్లిలో సీఐటీయూ, గిరిజన సంఘాలు బ్లాక్ డే నిర్వహించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని సుభాష్ విగ్రహం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో రైతు కార్మిక సంఘాల నేతలు బ్లాక్‌డే నిర్వహించారు. దేవరకొండలో నల్లబ్యానర్‌తో నిరసన తెలిపారు. సూర్యాపేట జిల్లా కోదాడలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. కేంద్ర బీజేపీ, హర్యానా రాష్ట్ర ప్రభుత్వాలు యువ




రైతు శుభకరన్ సింగ్‌ను పంజాబ్ బార్డర్‌లో క్రూరంగా హత్య చేయడాన్ని నిరసిస్తూ ఆదిలాబాద్‌లోని సీపీఐ(ఎ కార్యాలయం ఎదుట కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు.

# యాసంగి - గోసంగి




హైదరాబాద్ : ప్రాజెక్టుల్లో నీటిమట్టాలు డెడ్‌స్టోరేజికి చేరువవుతున్నాయి. జలాశయాల్లో నీటి నిలువలు వేగంగా తరిగిపోతున్నాయి. యాసంగిలో సాగు విస్తీర్ణపు లక్ష్యాలు దెబ్బతింటున్నాయి. రాష్ట్రంలో వ్యవసాయరంగం పరిస్థితి దయనీయంగా మారుతోంది. ఇప్పటికే కృష్ణా, గోదావరి నదుల పరివాహకంగా ఉన్న పలు సాగునీటి ప్రాజెక్టుల కింద చాలినంత నీరు లేకపోవటం తో ప్రభుత్వం సాగునీటి విడుదలపై చేతులెత్తేసే పరిస్థితి ఏర్పడిం ది. నాగార్జున సాగర్ , కడెం తదితర ప్రాజెక్టుల కింద క్రాప్‌హాలీడే లు ప్రకటించాల్సి వచ్చింది. సాగుచేసిన పైర్లు చేతికందాలంటే మ రో రెండు నెలల పాటు నీటి తడులు అందించాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలోని జలాశయాల్లో ఉన్న నీటి నిల్వలు ఆయకట్టును కాపాడుకునేందుకు సరిపోతాయా లేదా అన్న దానిపై సందేహాలు నెలకుంటున్నాయి. పలు ప్రాజెక్టుల కింద ఆయకట్టు చివరిభూముల్లో సాగు చేసిన పంటలకు చివరి నీటితడులు అందుతాయన్న న మ్మకాలు సన్నగిల్లుతున్నాయి. వేల రూపాయలు పెట్టుబడులు పె ట్టి సాగు చేసిన పైర్లను చివరి దాకా కాపాడుకోవటం ఎలాగా అని రైతులు మధన పడుతున్నారు. ప్రాజెక్టుల కింద ఆయకట్టు మాటే గాని.. అత్యధికశాతం పంటలు బోర్ల కిందనే సాగుచేశారు. మరో వైపు రాష్ట్రంలో భూగర్భ జల మట్టాలు కూడా వేగంగా దిగజారి పో తున్నాయి. పలు జిల్లాల్లో ప్రత్యేకించి దక్షిణ , సెంట్రల్ తెలంగాణ జిల్లాల్లో భూగర్భ జలమట్టాలు సాధారణ స్థాయికంటే ఒకటి నుం చి ఒకటిన్నర మీటర్ల లోతుకు పడిపోయినట్టు అధికారులు చెబుతున్నారు. ఈ పరిస్థితులన్నీ ఇప్పటికే యాసంగి పంట సాగు విస్తీర్ణపు లక్ష్యాలపై ప్రభావం చూపుతున్నాయి. యాసంగిలో ప్రతికూ ల పరిస్థితుల ప్రభావం వరిసాగు లక్ష్యాలను దెబ్బతీసింది. గత ఏ డాది యాసంగిలో ప్రధాన ఆహార ధాన్యపంటలు ,నూనెగింజపంటలు ,పప్పుధాన్యపంటలు ఇతర మరికొన్ని వాణిజ్యపంటలు కలి పి 66లక్షల ఎకరాల విస్తీర్ణంలో సాగులోకి వచ్చాయి. అయితే ఈ సారి యాసంగి సాగు విస్తీర్ణం లక్ష్యాల్లో గత ఏడాది యాసంగితో పొలిస్తే 5లక్షల ఎకరాల మేరకు గండి పడింది. మొత్తం విస్తీర్ణం 60.88లక్షల ఎకరాల వద్దనే ఆగిపోయింది. ప్రత్యేకించి వరిసాగు లక్ష్యాలు గుల్లబారాయి. గత ఏడాది యాసంగిలో 51లక్షల ఎకరాల్లో వరిసాగు జరిగింది. ఈ సారి ప్రాజెక్టుల్లో నీటినిలువలు తగినంత లేకపోవటం, నీటివిడుదలకు ముందుగానే ప్రభుత్వం కొన్ని ప్రాజెక్టుల కింద ఆయకట్టులో క్రాప్‌హాలిడేలు ప్రకటిచటం తదితర కారణాలు వరిసాగు లక్ష్యాలను దెబ్బతీశాయి. రాష్ట్రంలో వరినాట్లు 46లక్షల ఎకరాల వద్దనే ఆగిపోయాయి. పప్పుధాన్యాల సాగు విస్తీర్ణం కూడా గత యాసంగితో పోలిస్తే లక్ష ఎకరాల మేరకు విస్తీర్ణం పడిపోయింది. మొత్తంగా ఆహార ధాన్య పంటల సాగు విస్తీర్ణంలో 5లక్షల ఎకరాల మేరకు గండి పడింది.నూనె గింజ పంటల సాగులో కూడా గత యాసంగి కంటే ఈ సారి విస్తీర్ణం 40వేల ఎకరాల మేరకు తగ్గిపోయింది.

# జులై 1 నుంచి కొత్త నేర చట్టాలు అమలు



హైదరాబాద్ : బ్రిటిష్ వలస పాలన నాటి నేర న్యాయవ్యవస్థను ప్రక్షాళించేలా రూపొందించిన మూడు నేర చట్టాలు ఈ ఏడాది జులై 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి.
ఈమేరకు కేంద్రం అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేసింది. ఇప్పటివరకు అమల్లో ఉన్న భారతీయ శిక్షాస్మృతి (IPC), నేర శిక్షాస్మృతి (CrPC), భారత సాక్ష్యాధార చట్టం–1872ల స్థానంలో భారతీయ న్యాయ సంహిత (BNS), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (BNSS), భారతీయ సాక్ష్య (BS) చట్టాలను వర్తింపజేయనున్నారు. గతేడాది ఆగస్టులో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈ మూడు బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఉభయ సభల ఆమోదం అనంతరం డిసెంబరు 25న రాష్ట్రపతి సంతకంతో అవి చట్టరూపం దాల్చాయి. నేర న్యాయ వ్యవస్థలో సమగ్ర మార్పులతో నేర బిల్లులను కొత్తగా తెచ్చామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ బిల్లుల ఆమోదం సందర్భంగా పార్లమెంట్లో తెలిపారు. ఉగ్రవాదానికి స్పష్టమైన నిర్వచనం ఇవ్వడంతో పాటు రాజద్రోహం వంటి పదాలను తొలగించామని, దేశానికి వ్యతిరేకంగా జరిగే దాడులను చేర్చామని వివరించారు. భారతీయ భావనతో న్యాయ వ్యవస్థ ఉండేలా బిల్లులను తెచ్చామని, బానిసత్వ భావనల నుంచి విముక్తి కల్పించామని చెప్పారు. పాత చట్టంలో అత్యాచారానికి 375, 376 సెక్షన్లు ఉండేవి. కొత్త బిల్లులో దానిని సెక్షన్ 63గా పేర్కొన్నారు. పాత చట్టంలో హత్యకు 302 సెక్షన్ ఉండగా.. కొత్త బిల్లులో దానిని 101 సెక్షన్గా పెట్టారు. కిడ్నాప్నకు పాత చట్టంలో 359వ సెక్షన్ ఉండేది. కొత్త బిల్లులో దానిని సెక్షన్ 136 కింద చేర్చారు.

# తగ్గనున్న పెట్రోల్, డీజిల్ ధరలు! హింట్ ఇచ్చిన కేంద్ర మంత్రి



దేశంలో పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపు గురించి ఊహాగానాలు ఎప్పటికప్పుడు వస్తూనే ఉన్నాయి. దేశంలో 2022 మే 22 నుంచి స్థిరంగా ఉన్న పెట్రోల్, డీజిల్ ధరలు రానున్న రోజుల్లో తగ్గే అవకాశం ఉంది. నాలుగో త్రైమాసికంలో చమురు మార్కెటింగ్ కంపెనీలు లాభాల్లోకి వస్తే దేశంలో ఇంధన ధరలు తగ్గే అవకాశం ఉందని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి సూచనప్రాయంగా తెలిపారు. యూఎన్ గ్లోబల్ కాంపాక్ట్ నెట్‌వర్క్ ఇండియా (యూఎన్‌జీసీఎన్ఐ) 18వ జాతీయ సమావేశాల సందర్భంగా కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరిమాట్లాడుతూ.. చమురు మార్కెటింగ్ కంపెనీలు గత నష్టాల నుంచి కోలుకున్నాయని, రాబోయే త్రైమాసికంలో లాభాలను చూడవచ్చని పేర్కొన్నారు. "మీరు వారిని (చమురు కంపెనీలను) అడిగితే, వారు తమ లాభం తగ్గిందని చెబుతారు.. కానీ వారు కోలుకున్నారు. నాలుతో త్రైమాసికం బాగుంటే ధరలను తగ్గించవచ్చని ఆశిస్తున్నాను" అని పూరి అన్నారు.
ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (IOCL), భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (BPCL), హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (HPCL) వంటి చమురు మార్కెటింగ్ కంపెనీలు గత మూడు త్రైమాసికాల్లో నిలకడగా లాభాలను నమోదు చేశాయి. 2024 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలోనే ఈ కంపెనీలు ఏకంగా రూ.11,773.83 కోట్ల లాభాన్ని నమోదు చేశాయి. గత మూడు త్రైమాసికాల్లో వారి ఉమ్మడి లాభాలు రూ.69,000 కోట్లను అధిగమించాయి.

# మేడారం మహాజాతరను దిగ్విజయంగా పూర్తి చేశాం

**: మంత్రి కొండా సురేఖ**



అమ్మవారి కుంకుమ భరిణె అంత పవిత్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకుంటామని మంత్రి కొండా సురేఖ అన్నారు. మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరను భక్తులు అనుక్షణం ఆస్వాదించేలా, జాతరను విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వాములైన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జాతర ఏర్పాట్లు, నిర్వహణలో అన్నిశాఖలు పరస్పర సహకారంతో, సమన్వయంతో వ్యవహరించి, చిత్తశుద్ధిని కనబరచి మహా జాతరను దిగ్విజయం పూర్తి చేశామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు జాతర పనులను ముందు నుంచే ప్రణాళికాబద్ధంగా చేపట్టడంతో భక్తులు అమ్మవార్లను ప్రశాంతంగా దర్శించుకొని, మొక్కులు చెల్లించుకొని, సంతృప్తితో తిరుగు ప్రయాణమయ్యారని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వం భక్తులకు అడుగడుగునా అన్ని వసతులను కల్పించేందుకు శాయశక్తులా ప్రయత్నం చేసిందని మంత్రి స్పష్టం చేశారు. కోట్లాదిగా పోటెత్తిన ఈ మహాజాతరలో తెలిసీ తెలియక భక్తులు ఏమైనా ఇబ్బందులకు గురైతే పెద్ద మనసుతో క్షమించాలని కోరారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిగా మొదటిసారి మేడారం జాతర నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యతను పూర్తి నిష్టతో చేపట్టినట్లు తెలిపారు. అమ్మవారి దయతో అనారోగ్యాన్ని జయించి, త్వరగా కోలుకొని అమ్మవార్ల గద్దెలకు చేరుకున్నాక దర్శించుకునే భాగ్యం కలిగిందన్నారు. సమ్మక్క–సారక్క దయతో తెలంగాణ ప్రజలపై సదా ఉండాలని ఈ సందర్భంగా మంత్రి ఆకాంక్షించారు.

# బిఆర్ఎస్ కు షాక్.. జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ దంపతుల రాజీనామా



హైదరాబాద్ నగరంలో బిఆర్ఎస్ కు షాక్ తగిలింది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసిన GHMC డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు శనివారం బిఆర్ఎస్ కు రాజీనామా చేశారు. బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన మేయర్ దంపతులు.. రాజీనామా లేఖను బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ను పంపించినట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 11 గంటలకు గాంధీభవన్ లో దీపామున్షి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి చేరనున్నట్లు తెలుస్తోంది. ఆమెతోపాటు ఆరుగురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు కూడా కాంగ్రెస్ లో చేరబోతున్నారని సమాచారం.

# కల్వర్టుపైకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు.. ప్రయాణికులు క్షేమం



వికారాబాద్ : వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలంలో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. రహదారిపై ఉన్న కల్వర్టు దిమ్మెపైకి బస్సు దూసుకెళ్లింది.
బస్సు ముందు భాగం కొంత వరకు దిమ్మెపైకి వెళ్లి ఆగిపోయింది. బస్సులో ఉన్న ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాదానికి గురైన ఆర్టీసీ బస్సు తాండూరు డిపోకు చెందినది. డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. అయితే బస్సు మేడారం జాతరకు వెళ్లి తాండూరు వెళ్తున్నట్లు తెలిసింది.

# బిచ్చం అడిగినందుకు తన్నిన డిప్యూటీ తహశీల్దార్.. టిప్పర్ కింద పడి యాచకుడు మృతి

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో దారుణం జరిగింది. ఓ డిప్యూటీ తహశీల్దార్ పాశవిక వైఖరి కారణంగా ఓ యాచకుడు ప్రాణాలు కోల్పోయాడు. డబ్బులు అడిగాడని కోపంతో తన్నడంతో టిప్పర్ కింద పడి దుర్మరణం చెందాడు. గురువారం సాయంత్రం జరిగిన ఈ అమానుష ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి సిగ్నల్ వద్ద ఆగిన కార్లను తుడుస్తూ.. డబ్బులు అడుక్కుంటూ శివరాం అనే యాచకుడు జీవనం సాగిస్తున్నాడు. గురువారం సాయంత్రం మెండోరా మండల డిప్యూటీ తహశీల్దార్ రాజశేఖర్ కారు ఆ సిగ్నల్ దగ్గర ఆగింది. ఆ సమయంలో శివరాం వచ్చి డిప్యూటీ తహశీల్దార్ కారు అద్దాలను క్లీన్ చేశాడు. అనంతరం డబ్బులు ఇవ్వాలని కోరాడు. కానీ రాజశేఖర్ డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించాడు. ఇంతలోనే సిగ్నల్ పడటంతో రాజశేఖర్ వెళ్లిపోయాడు. డబ్బులు ఇవ్వకుండా రాజశేఖర్ వెళ్లిపోవడంతో.. శివరాం కారు వెంబడి పరుగులు పెట్టాడు. అది చూసి ఆగ్రహానికి లోనైన రాజశేఖర్.. కోపంగా కారు దిగి శివరాంను కాలితో తన్నాడు. దీంతో అటువైపుగా వస్తున్న టిప్పర్ వెనక టైర్ల కింద పడి శివరాం ప్రాణాలు కోల్పోయాడు. టిప్పర్ కింద పడి యాచకుడు మరణించాడనే వార్త తెలుసుకున్న పోలీసులు వచ్చి ఘటనాస్థలిని పరిశీలించారు. అక్కడి కూడలిలో ఉన్న సీసీ టీవీ దృశ్యాలను పరిశీలించగా మెండోరా



డిప్యూటీ తహశీల్దార్ అమానుష చర్య బయటపడింది.

## పాస్‌పోర్ట్ ఆఫీస్‌లో అగ్నిప్రమాదం




కామారెడ్డి: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ పాస్‌పోర్ట్ ఈ-సేవా కేంద్రంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. శనివారం తెల్లవారుజామున ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో కార్యాలయంలోని కంప్యూటర్లు, దస్త్రాలు కాలి బూడిదయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు అంటుకున్నట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మహా జాతరలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివి

తాడ్వాయి : ఆసియాలో అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన శ్రీ సమక్క సారక్క మేడారం జాతర మూడు రోజులపాటు సాగే దీనిలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు మారువలేనివి. వివిధ రాష్ట్రాల నుండి లక్షలో తరలివస్తున్నా భక్తులకు ఏలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ గారి ఆదేశాల మేరకు పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ శ్రీమతి అనిత రమచంద్రన్ గారి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలోని డిపీఓ, డిఎల్ఆర్ఓ, ఆధికారులు మేడారం లో పది క్యాంపు కార్యాలయలుగా ఏర్పడి ములుగు, వరంగల్ మహబూబాబాద్, జగిత్యాల, నల్గొండ, మంచిర్యాల, వివిధ జిల్లాలఇంచార్జి ఆధికారులు సమారు 5000మంది కార్మికులతో జాతర పరిసర ప్రాంతాల్లో చెత్తను తీయడం, బ్లీచింగ్ పౌడర్, భక్తులు వెళ్లె దారులో శానిటైజ్, వివిధ రకాల పారిశుద్ధ్య పనులను పది క్యాంపులుగా ఏర్పడి పనులను



పూర్తి చేస్తున్నారు టెంపుల్ క్యాంపు లేబర్ ఇంచార్జి ప్రభాకర్ తెలిపారు.

## మేడారం జాతర ముగిసింది..ఇసుక జాతర మొదలు కానుంది.?

మల్హర్ రావు: మేడారం జాతర నేపథ్యంలో ఇసుక లారీలు జాతర ముగిసే వరకు నిలిపి వేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ఫలితంగా మేడారం జాతర దృష్ట్యా పది రోజుల పాటు మంథని నియోజకవర్గ పరిధిలో ఇసుక లోడింగ్ బంద్ అంటూ టీఎస్ఎండిసి ప్రకటన చేశారు. ఇక మేడారం జాతర ముగిసింది..ఇక మంథని ఇసుక జాతర మొదలు కానుంది.! నేటి నుండి మళ్ళీ రోడ్లు ఇసుక లారీలు,ట్రాక్టర్లు ఎక్కనున్నట్లుగా తెలిసింది.మేడారం సమ్మక్క-సారక్క జాతర పుణ్యాన మంథని నియోజకవర్గ రోడ్లపై పది రోజుల పాటు ప్రశాంతత రాజ్యం ఏలింది. ఎప్పటికి ట్రాఫిక్కు తో బిజీగా ఉండే మంథని నియోజకవర్గంలో ఇసుక లారీలు,ట్రాక్టర్ల జాతరగా మారింది. ఓవైపు ఈ పది రోజుల పాటు కేవలం రోడ్ల మీద జాతరకు వెళ్లే బస్సులు,కార్లు,ఆటోలు తప్ప భారీ వాహనాలు ఎక్కడ కనిపించలేదు. ఏ ప్రమాదాలు జరుగలేదు. మరోవైపు జాతర సందు చూసుకొని తనిఖీలు జరగవని మామూళ్ల భరోసాతో ఉన్న మాయా'జ్'' మచ్చ''గ్యాంగ్ సాండ్ ట్రాక్టర్ల సంచారం మానేరు మాఫియా సభ్యుల చౌరస్తాలో పహారాలు తప్ప రోడ్డుపై వేరే ట్రాఫిక్కు.టాపిక్కు లు అసలే లేవు..!? పది రోజుల నుండి మంథని రోడ్లన్నీ బిజీ లేకుండా ఉ ండగా,బెరుకు లేని ప్రయాణం బ్రేకులు లేని యువత బైకుల పయనం ''మేఘాలలో తేలిపొమ్మన్నది తుఫానులా రేగి పొమ్మన్నది''అంటూ



ప్రయాణపు కలకు నేటితో తెర పడనుంది.నేటి నుండి మళ్లీ మంథని రోడ్లన్నీ గజిబిజిగా,ఇసుక లారీల రణగొన ధ్వనులు,ఓవర్ లోడ్ ల విన్యాసాలు, రోడ్డుపై ప్రయాణం చేయాలంటే బిక్కు బిక్కుమంటూ సాగాల్సిన దుస్థితి ఉంటుంది !!ఏది ఏమైనా మంథని పల్లెల రోడ్లు ప్రశాంతంగా ఉండే రోజులు ఎప్పుడొస్తాయో ?? మానేరు,గోదావరి నదుల ఇసుక ఎప్పుడు అయిపోతుందో.. మాఫియాల రాజ్యానికి అంతం ఎప్పుడో అని పలువురు ఎదురుచూస్తున్నారు.

## రావణ రాజ్యాన్ని భూస్థాపితం చేశాం.. ఇక రాబోయే రోజుల్లో రామరాజ్యం

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం**

ముత్తారం: రావణ రాజ్యాన్ని భూస్థాపితం చేశామని, ఇక రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పాలనతో రామరాజ్యం స్థాపిస్తామని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు, ఎస్సీ సెల్ జిల్లా ఉ పాధ్యక్షుడు మద్దెల రాజయ్య అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, వైస్ చైర్మన్‌లపై అవిశ్వాసం నెగ్గిన అనంతరం వారు సింగల్ విండో డైరెక్టర్లతో కలిసి మాట్లాడారు. సింగల్ విండోలో జరిగిన అవినీతి కారణంగానే డైరెక్టర్లు చైర్మన్, వైస్ చైర్మన్‌లపై అవిశ్వాస తీర్మాణం పెట్టారని, మెజారిటీ డైరెక్టర్లు అవిశ్వాసానికి మద్ధతు పలకడంతో చైర్మన్, వైస్ చైర్మన్‌లపై అవిశ్వాసం నెగ్గిందని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో చైర్మన్, వైస్ చైర్మన్లు అధికారాన్ని అడ్డం పెట్టుకొని అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఒంటెద్దు పోకడలతో ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తూ నియంతలా వ్యవహరించారని, దీంతో డైరెక్టర్లు వారిపై అవిశ్వాసం పెట్టారని తెలిపారు. తాత్కలికంగా సింగిల్ విండో చైర్ పర్సన్‌గా మద్దెల వెంకట లక్ష్మి, వైస్ చైర్మన్‌గా గోవర్ధన్‌కు బాధ్యతలు అప్పగించడం పట్ల హర్షం తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో నియంత కెసిఆర్‌ను గద్దె దింపామని అన్నారు. చైతన్యవంతులైన మంథని నియోజక వర్గ ప్రజలు అవినీతి పాలనకు చరమగీతం పాడి, ఎలాంటి మాయ మాటలకు మోసపోకుండా శ్రీధర్‌బాబుకు మరోసారి భారీ మెజారిటీతో



పట్టం గట్టారని, ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీధర్‌బాబుకు కాంగ్రెస్ అధిష్టానం కీలక మంత్రిత్వ శాఖ ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాలు అప్పగించిందని అన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు నాయకత్వంలో మంథని నియోజక వర్గంతోపాటు ఆయనకు అప్పగించిన వివిధ శాఖల్లో మంత్రి హెూదాలోసమర్ధవంతంగా పని చేస్తున్నారని, ఇటీవల ఐటిలో విదేశీ పెట్టుబడులే ఇందుకు నిదర్శనమని ఉదహరించారు. మంథని నియోజక వర్గ అభివృద్ధి కోసం మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో కాంగ్రెస్ యువ నాయకుడు శ్రీనుబాబు సహకారంతో ముందుకు పోవడం జరుగుతుందని అన్నారు. సమావేశంలో మండల యువజన సంఘం అధ్యక్షుడు బియ్యాని శివకుమార్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు వాజీద్ పాషా, సీనియర్ నాయకులు బుచ్చం రావు, గాదం శ్రీనివాస్, తూటి రఫీ, తాటిపాముల శంకర్, మాజీ సర్పంచ్ పులిపాక నగేష్, కోల విజయ్, గూట్ల రవీందర్, బియ్యాని రాజబాబు తదితరులున్నారు.

## ఓడేడు గ్రంథాలయం ప్రారంభం

ముత్తారం: గ్రంథాలయాలు జ్ఞాన బండాగారాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ అన్నారు. పుస్తక పఠనం ద్వారా ఊహా శక్తిని పెంపొందించుకోవచ్చని అదనపు కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ముత్తారం మండలం ఓడేడు గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం గ్రంథాలయాన్ని అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నారుల్లో పుస్తక పఠనం ద్వారా ఊహాశక్తి , సఅజనాత్మకత పెరుగుతుందని తెలిపారు. సినిమాలను చూసినప్పుడు కేవలం సన్నివేశాలను చూస్తామని, అదే ఓ పుస్తకాన్ని చదివినప్పుడు మెదడు ఆ దఅశ్యాలను ఊహిస్తుందని వివరించారు. ప్రతి ఒక్కరు పుస్తకాలు చదవాలని అదనపు కలెక్టర్ సూచించారు. చిన్నారుల్లో పుస్తక పఠనం ద్వారా ఊహాశక్తి, సఅజనాత్మకత పెరుగుతుందన్నారు. మహాభారతాన్ని చదివేటప్పుడు దఅశ్యాలను మన మెదడు సఅష్టించుకుంటుందని.. సినిమాలో చూసినప్పుడు కేవలం చూస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదవాలని ఆమె కోరారు. ఆమె



వెంట ఎంపీపీ జక్కుల ముత్తయ్య, ఎంపీటీసీ పోతుపెద్ది కిషన్ రెడ్డి, మాజీ సర్పంచ్ సిరికొండ బక్కరావు, మాజీ ఉపసర్పంచ్ దేవునూరి భాను కుమార్, ఎంపీడీవో లలిత, ఎంపీఓ బ్కెరి వేణు మాధవ్ పాల్గన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో సీఐటీయూ నిరసన

రామగిరి : యువ రైతును మట్టుబెట్టిన దానికి నిరసనగా రామగిరి సీఐటీయూ మండల కమిటీ ఆద్వర్యంలో నల్లజెండాలతో నిరసన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యాకడు దొమ్మటి కొమురయ్య హాజరై మాట్లాడారు.

బీజేపీ కేంద్ర, హర్యానా ప్రభుత్వాలు యువ రైతు శుభకరన్ సింగ్ ను పంజాబ్ బార్డర్ లో క్రూరంగా హత్య చేశాయనీ,దీనికి నిరసనగా ఫిబ్రవరి 23న బ్లాక్ డే అన్ని జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో,పని ప్రదేశాల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిర్వహించాలని అన్నారు. అలాగే జాతీయ రైతు సంఘాల పిలుపులో బాగంగా నిరసన వ్యక్తం చేయడం జరిగిందని. భట్టిండా జిల్లా, బల్లో గ్రామం, చరణ్‌జిత్ సింగ్ కుమారుడు, 23 సంవత్సరాల వయస్సు గల యువ రైతు శు భకరన్ సింగ్ మృతి పట్ల ఎస్ కె ఎం, జాయింట్ ప్లాట్ ఫాం ఆఫ్ సెంట్రల్ ట్రేడ్ యూనియన్స్ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు.మోదీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా పంజాబ్‌లోని ఖన్నోరీ సరిహద్దులో మొన్న



(ఫిబ్రవరి 21) ఆయనను పోలీసులు కాల్చి చంపారు. నివాళులు అర్పించాలని రైతులు, కార్మికులతో సహా దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు, సంస్థలకు విజ్ఞప్తి చేస్తున్నాం అనీ అన్నారు.

ఈ కార్యక్రమంలో హామెద్ పాషా మండల కన్వీనర్ ఎండి అహ్మద్ పాష ,నాయకులు ఎం వెంకటేశ్వర్లు,ఎం ప్రభాకర్,ఎన్ రాజయ్య,బి రాజమల్లు, ఎన్ తిరుపతి,ఎం డి హబీబ్ పాషా,ఎం హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ ఇక రూ.500 ల కే

**- 8 వేల కు పైగా కుటుంబాలకు లబ్ధి..**

**- ముందస్తు ఆన్ లైన్ బుకింగ్ చేస్తేనే రాయితీ..**

**- ఆధార్ కీలకం కానున్న వైనం..**

**- మండలంలో వంటగ్యాస్ వినియోగ దారులు 14 వేల పైమాటే**




అశ్వారావుపేట: కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తెలంగాణ ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ఉ ంది.ఇప్పటికీ మహిళలు కు ఉచిత బస్ ప్రయాణం, రోగులకు ఆరోగ్య శ్రీ వ్యయం పెంపు అమలు అవుతుండగా గృహ జ్యోతి,రూ 500 లకే వంట గ్యాస్ సిలిండర్ అమలు చేయడానికి సిద్ధం అవుతుంది. నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేట మండలం లో మొత్తం 14500 మంది వంట గ్యాస్ వినియోగ కనెక్షన్ లు ఉన్నట్లు పలు ప్రైవేటు గ్యాస్ కంపెనీల ఇచ్చిన సమాచారం బట్టి తెలుస్తుంది. ఇందులో భారత్ గ్యాస్ 8 వేలు,హెచ్.పి 5 వేలు,ఇండేన్ 15 వందలు మొత్తం గా 14500 గ్యాస్ వినియోగ కనెక్షన్ లు ఉన్నాయి.ప్రజాపాలన లో 8318 మంది గ్యాస్ రాయితీ కోసం దరఖాస్తు తో చేసుకున్నారు. మండలంలో మొత్తం 15775 గృహాలు కు గాను 17524 తెల్లరేషన్ కార్డులు ఉన్నాయి. దరఖాస్తు చేసుకున్న మొత్తం లబ్ధిదారులకు ఈ పథకం తో లబ్ధి చేకూరే అవకాశం ఉంది. అయితే గ్యాస్ వినియోగ దారుడు ఎవరైతే ఉన్నారో వారి ఆధార్







కార్డు కీలకం కానున్నది.ఈ ఆధార్ కార్డు గ్యాస్ కార్డు తో,ఇదే వ్యక్తి బ్యాంక్ ఖాతాతో నూ అనుసంధానం అయి ముందస్తుగా ఆన్లైన్ లో బుక్ గ్యాస్ బండను బుక్ చేస్తేనే రాయితీ జమ అయ్యే అవకాశం ఉంది అని అలాగే ఖాతాదారుల ఫోన్ నెంబర్ లు కూడా ఆధార్ కు అనుసంధానం అయితే రాయితీ సమాచారం తెలిసే అవకాశం ఉందని గ్యాస్ ఏజెన్సీ యజమానులు అంటున్నారు.

## ఫిబ్రవరి 25న ఛలో కాకినాడ

మిరుదొడి: బీజేపీ ప్రభుత్వం మాలపట్ల చిన్నచూపు చూడడం సిగ్గుచేటని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కోఆర్డినేటర్ ర్యాకము శ్రీరాములు అన్నారు. వర్గీకరణ వద్దు కలిసి ఉంటే ముద్దు అనే నినాదంతో మాలలు పనిచేస్తూ ఉంటే బిజెపి ప్రభుత్వం వారిపట్ల నిర్లక్ష్య వహించడం సిగ్గుచేటని అన్నారు. ఈ యొక్క ప్రతిపాదనను కాంగ్రెస్ పార్టీ తీర్మానం చేయడం సరికాదని మండిపడ్డారు మాలలంతా ఏకమైతే బిజెపి పార్టీని తుంగలో తొక్కడం ఖాయమన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మాలలు ఐక్యంగా ఉండి బీజేపీ పార్టీని కనుమరుగు చేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈనెల 25 రోజున కాకినాడ లో జరగనున్న రాజ్యాంగ సభకు నాయకులు తప్పకుండా రావాలని అన్నారు. ఈ యొక్క మహా ధర్నాకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరుకావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర కోఆర్డినేటర్ ర్యాకం శ్రీరాములు అక్బర్ పేట భూంపల్లి మండలకేంద్రం లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య సమత సైనికుధల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అసది పురుషోత్తం మంచిర్యాలమాలమహానాడు జిల్లా అధ్యక్షులు గజ్జెల్లి లచ్చన్న. సమత సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# పెట్టుబడులు తగ్గించేలా.. దిగుబడులు పెంచేలా..

## ప్రకృతి వ్యవసాయం పై రైతులకు నిర్దేశం



కుమ్రం భీం ఆసిఫాబాద్, : వ్యవసాయంలో ఎక్కువ దిగుబడులు సాధించాలనే ఆశలో రైతులు పంటపొలాల్లో హానికర రసాయనాలు, ఎరువులను వినియోగిస్తున్నారు. దీంతో పెట్టుబడులు పెరిగిపోతుండగా, దిగుబడులు మాత్రం ఆశించిన స్థాయిలో రావడం లేదు. దీంతో రైతులు తీవ్రస్థాయిలో నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో పెట్టుబడులు లేని ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను మళ్లించేందుకు ఐటీడీఏ చర్యలు చేపట్టింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన రైతులను ఎంపిక చేసి వారి చేత 'ప్రకృతి వ్యవసాయం' చేయించేందుకు సన్నాహాలు చేస్తోంది. దీనికి కావాల్సిన శిక్షణను 500 మంది రైతులకు అందిస్తున్నది. రైతులపై వ్యవసాయ పెట్టుబడుల భారాన్ని తగ్గించేందుకు రైతు బంధు, సబ్సీడీ విత్తనాలు, ఎరువులు అందజేస్తున్నది. ఆయిల్ పామ్ తోట, ఉద్యానవనాలు ప్రత్యేక రాయితీల ద్వా రా బిందు సేద్యం వంటి పరికరాలను సబ్సిడీపై అందజేస్తోం ది. తక్కువ ఖర్చుతో సాగయ్యే పంటలను ప్రోత్సహించేందుకు అనేక పథకాలను రాయితీలతో అమలు చేస్తోంది. రైతులను స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రోత్సహిస్తున్నది. ప్రకృతి సేద్యంలో రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకం ఏమాత్రం ఉ ఒడదు. సహజసిద్ధమైన విత్తనాలతోనే ఈ వ్యవసాయం చేయాల్సి ఉ ంటుంది. జిల్లాలో ఎక్కువ శాతం రైతులు పత్తి, సోయా వంటి వాణిజ్య పంటను మినహాయిస్తే జొన్న, మక్క పంటలను సహజ సిద్ధంగానే సాగుచేస్తున్నారు. పత్తి, వరి, సోయా, కూరగాయలు సాగు చేసే రైతులు రసాయన ఎరువులు, పురుగుల మందులు అధికంగా వినియోగిస్తున్నారు. దీంతో పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. దీంతో ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను నడిపించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నది.

# పులులు స్వేచ్ఛగా తిరిగేలా పర్యావరణ వంతెనలు



కుమ్రం భీం ఆసిఫాబాద్, : మంచిర్యాల-చంద్రాపూర్ వరకు చేపడుతున్న జాతీయ రహదారి విస్తరణ పనులతో పులులు, ఇతర వన్యప్రాణులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేంద్ర అటవీశాఖ ప్రత్యేక చర్యలు చేపడుతున్నది. అటవీజంతువులు తరచూ రోడ్డు దాటే ప్రాం తాలను గుర్తించి.. ఆయా ప్రదేశాల్లో పర్యావరణ వంతెనలను శరవేగంగా నిర్మిస్తున్నది. మంచిర్యాల నుంచి చంద్రాపూర్ వరకు ఉన్న జాతీయ రహదారిని నాలుగు లేన్‌లుగా విస్తరిస్తున్నారు. ఈ పనులు చివరి దశలో ఉన్నాయి. ఈ రోడ్డు విస్తరణ కారణంగా చంద్రాపూర్‌లోని తడోబా-అంథేరి టైగర్స్ సంరక్షణ ప్రాంతాల నుంచి వచ్చే పులులు స్వేచ్ఛగా తిరగలేక పోతాయంటూ కొన్ని రోజుల క్రితం తెలంగాణ, మహారాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర సర్కారుకు లేఖలు రాశాయి. ఈ విషయమై నేషనల్ హైవే అథారిటీ, వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా ఓ నిర్ణయానికి వచ్చాయి. పులుల సంరక్షణలో భాగంగా పర్యావరణ వంతెనలు నిర్మించాలని నిర్ణయించాయి. వాంకిడి-మహారాష్ట్ర సరిహద్దుల్లో, రెబ్బెన వద్ద రూ. 30 కోట్లతో ఎకో వంతెనల నిర్మాణం శరవేగంగా చేపడుతున్నారు. ఆయాచోట్ల సుమారు కిలో మీటరు మేర వంతెనలు నిర్మిస్తున్నారు. దాదాపు 150 మీటర్ల పొడవుతో వీటిని నిర్మిస్తున్నారు. వంతెన కింది నుంచి నాలుగు వరుసల రహదారిపై వాహనాల రాకపోకలు సాగనుండగా, పై నుంచి అడవి జంతువులు సంచరించేందుకు వీలుగా నిర్మాణం చేపడుతున్నారు. నాలుగు వరుసల రహదారికిరువైపులా కొండలను ఆనుకొని ఎత్తైన వాల్స్ ఏర్పాటు చేస్తున్నారు. వంతెనపై గటేర్‌ల ద్వారా స్లాబ్ వేస్తారు. ఎకో వంతెనపై అడవిని తలపించేలా చెట్లు, పొదలు పెంచనున్నారు. ఈ ఎకో బ్రిడ్జిల ఏర్పాటుతో కింది నుంచి వాహనాల రాకపోకలు సాగనుండగా, పై నుంచి వెళ్లే సంచరించే జంతువులకు అడవిలోనే ఉన్న భావన కలగనున్నది. పులులు, ఇతర వన్యప్రాణుల సంచారానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా పర్యావరణ వంతెనలను ఏర్పాటు చేస్తారు. వంతెనపై సహజమైన అడవిని తలపించేలా చెట్లు, పొదలను పెంచేందుకు అనువుగా నిర్మాణాలుంటాయి. మహారాష్ట్రలోని పెంచ్ రిజర్వ్ ఫారెస్ట్ గుండా వెళ్తున్న జాతీయ రహదారి-44లో సుమారు 16 కిలోమీటర్ల వరకు పర్యావరణ హైలెవెల్ వంతెన నిర్మించారు. అడవులకు ఎలాంటి నష్టం జరగకుండా ఈ వంతెన నిర్మాణం చేపట్టారు. ఈ వంతెన కింది నుంచి అడవి జంతువులు, పులులు స్వేచ్ఛగా సంచరించేందుకు అనువైన వాతారణం కల్పించారు. ప్రస్తుతం మహారాష్ట్ర -తెలంగాణ సరిహద్దుల్లోని వాంకిడి సరిహద్దు వద్దవద్ద నాలుగు లేన్‌ల జాతీయ రహదారి నిర్మాణం వలన పులులు, ఇతర అటవీ జంతువుల సంచారానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా పర్యావరణ వంతెనలు(ఎకో బ్రిడ్జిలు) నిర్మాణం జరుగుతోంది.

## నిరుపయోగంగా మారిన

# సాగు పరికరాలు అద్దెకిచ్చే కేంద్రం




కుమ్రంభీం ఆసిఫాబాద్,:: జిల్లా కేంద్రంలోని కస్టమ్ హైరింగ్ (రైతులకు పరికరాలు-యంత్రాలు అద్దెకిచ్చే కేంద్రం) సెంటర్ అలంకార ప్రా యంగా మారింది. అధికారుల నిర్లక్ష్యం.. నిర్వహణ లోపంతో నిరుపయోగంగా మారగా, లక్షలాది రూపాయల విలువైన ట్రాక్టర్‌తో పాటు పరికరాలు తుప్పు పట్టే పరిస్థితి వచ్చింది. సాగులో యాంత్రీకరణ పెరుగుతున్న నేపథ్యంలో గ్రామీణాభివృద్ధిశాఖ ఓ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మహిళా సంఘాల ద్వారా కస్టమ్ హైరింగ్ సెంటర్ల'(వ్యవసాయ పరికరాలు-యంత్రాల అద్దె కేంద్రాలు)ను ఏర్పాటు చేయించింది.

ఇందులో భాగంగా ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ధనలక్ష్మి మహిళా సంఘం ద్వారా కూడా ఓ సెంటర్‌ను ప్రారంభించింది. సుమారు రూ. 20 లక్షలతో ట్రాక్టర్‌తో పాటు అన్ని రకాల పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. రైతులు తమ అవసరాన్ని బట్టి వాడే పనిముట్లు, యంత్రాలకు ధరలు నిర్ణయించింది. కానీ.. నిర్వహణ లేకపోవడంతో ఈ కేంద్రం అలంకార ప్రాయంగా మారింది. అధికారుల పట్టింపులేని తనంతో పాటు మహిళా సంఘాలకు సరైన అవగాహన లేకపోవడంతో ట్రాక్టర్‌తో పాటు పనిముట్లు ఎందుకూ పనికిరాకుండా పోతున్నాయి. మహిళా సంఘాలకు ఆదాయాన్ని సమకూ ర్చడంతో పాటు రైతులకు తక్కువ ధరలకే పనిముట్లు అందించాల్సిన కస్టమ్ హైరింగ్ కేంద్రం నిరుపయోగంగా మారింది. ఇప్పటికైనా అధికా రులు ఈ కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

# వీసాల మోసం.. గల్ఫ్ బాధితుల దైన్యం



మెట్‌పల్లి:కనీస నిబంధనలపై అవగాహన లేక ఏజెంట్లను నమ్మి మోసపోతున్నారు. గల్ఫ్ దేశాల్లో ఉద్యోగం ఇప్పిస్తామంటూ మాయమాటలు చెప్పి ఒక్కొక్కరి నుంచి రూ. 50 వేల నుంచి రూ. 2 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. తీరా నకిలీ, పర్యాటక వీసాలు అంటగడుతున్నారు. పర్యాటక వీసాలతో గల్ఫ్ దేశాలకు వెళ్లి మోసపోయిన బాధితులు సరైన పని, వేతనం లేక తిరిగి వస్తున్న వారు కొందరైతే, మరికొందరు అక్కడే దయనీయ స్థితిలో కాలం వెళ్లదీస్తున్నారు. కుటుంబ పోషణ కోసం అప్పు చేసి లక్షల రూపాయలు చెల్లించి విమానాశ్రయానికి చేరుకున్న తర్వాత నకిలీ వీసాలు అని తేలడంతో లబోదిబోమనే పరిస్థితి నెలకొంది. నిర్మల్, మెట్‌పల్లి ప్రాంతాలకు చెందిన సుమారు 40 మంది నకిలీ వీసాలతో మోసపోయారు. నకిలీ ఏజెంట్లను నమ్మవద్దని పోలీస్ శాఖ, గల్ఫ్ సంక్షేమ సంఘాలు అవగాహన కల్పిస్తున్నా గల్ఫ్ మోసాలకు అడ్డుకట్ట పడటం లేదు. జిల్లాలో ప్రభుత్వ లైసెన్సు ఉన్న ఏజెంట్లు పదుల సంఖ్యలో ఉండగా సబ్ ఏజెంట్లు వందల సంఖ్యలో ఉన్నట్లు తెలుస్తోంది. గల్ఫ్ వెళ్లాలనుకునేవారి ఆశను ఆసరాగా చేసుకుని సబ్ ఏజెంట్లు సొమ్ము చేసుకుంటున్నారు. సామాజిక మాధ్యమాల్లో గల్ఫ్‌లో ఉద్యోగావకాశాలు ఉన్నాయంటూ ప్రచారం చేస్తూ ఆకట్టుకుంటున్నారు. దుబాయి, సౌదీ, బహ్రెయిన్, ఒమన్, యూరప్ దేశాలకు వెళ్తే మంచి వేతనాలు ఉంటాయని చెప్పడంతో అమాయకులు ఏజెంట్ల మాయలో పడిపోతున్నారు. తాజాగా వెలుగు చూసిన ఘటనలో అందరూ పరిచయస్థులు కాగా, ఒకరినొకరు సమాచారమిచ్చుకుని ఏజెంటు మాయలో పడినవారే కావడం గమనార్హం. వీసాల కోసం డబ్బులు తీసుకుని నకిలీ వీసాలు అంటగడుతూ డబ్బులు ఇవ్వకుండా మోసం చేస్తున్న దాఖలాలు చాలా చోట్ల ఉన్నాయనే ఆరోపణలున్నాయి. లైసెన్సు లేని ఏజెంట్లను నమ్మవద్దని, ప్రభుత్వ గుర్తింపు పొందిన కన్సల్టెన్సీల ద్వారా విదేశాలకు వెళ్లాలని పోలీస్ శాఖ ఒకవైపు చెబుతున్నా నకిలీ గల్ఫ్ ఏజెంట్ల మోసాలు తప్పడం లేదు. గత ఆగస్టులో జిల్లాలో ట్రావెల్స్, కన్సల్టెన్సీలపై పోలీసులు దాడులు నిర్వహించి పాస్‌పోర్టులు, వివిధ పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. ఆ సమయంలో కొందరు ముందస్తుగా మూసివేయడంతో పోలీసులు వెనుదిరగాల్సి వచ్చింది. పోలీసులు అడపాదడపా దాడులు చేస్తున్నప్పటికీ నకిలీ గల్ఫ్ ఏజెంట్ల ఆగడాలు ఆగడం లేదు. పోలీసులు స్పందించి అక్రమ ఏజెంట్ల ఆట కట్టించాలని బాధితులు కోరుతున్నారు.

# ఇంటింటికీ తాగునీరిచ్చిన ఘనత మాదే

## విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు



మంచిర్యాల : ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మా ణానికి కృషి చేశానని, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగు నీరందించిన ఘనత కేసీఆర్ సర్కారుదేనని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ సర్కారులో మంజూరైన నిధులతోనే అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఆ పార్టీ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ప్రజల తీర్పును గౌరవించామన్నారు. సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామన్నారు. గూడెం ఎత్తిపోథల పథకం నిర్మించి యేటా రెండు పంటలకు సాగు నీరందించామని, వర్షాలకు సామగ్రి పాడైపోతే రూ. 11 కోట్లతో మరమ్మతులు చేయించింది తెలంగాణ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. తిలక్‌నగర్ రోడ్డు పనులకు కూడా కేసీఆర్ సర్కారు ఇచ్చిన నిధులేనన్నారు. మంచిర్యాల, నస్పూర్, లక్షెట్టిపేట మూడు మున్సిపాలిటీలకు స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్(ఎస్‌డీఎఫ్) కింద రూ. 75 కోట్లు మంజూరు చేశామన్నారు. మంచిర్యాల-అంతర్గాం గ్రామాల మధ్య గోదావరి నదిపై బ్రిడ్జి పనులు ఎందుకు ఆపారో చెప్పాల్సిన అవసరం కాంగ్రెస్ ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కావస్తున్నా రైతు రుణమాఫీ చేయలేదని, రైతుబంధు నిధులు విడుదల కాలేదని మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే రైతుబంధు, రుణమాఫీపై రైతులకు ఎలాంటి ధైర్యాన్ని ఇవ్వలేకపోతున్నారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, బీఆర్ఎస్ నాయకులు గోగుల రవీందర్ రెడ్డి, మల్లేశ్ పాల్గొన్నారు.

# సమన్వయంతో పని చేస్తే రాష్ట్రంలోనే అగ్రస్థానం

## జిల్లా స్థాయి సమీక్షలో మంత్రి శ్రీధర్‌బాబు



పెద్దపల్లి,:పెద్దపల్లి కలెక్టరేట్: ప్రజా ప్రభుత్వంలో జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సూచించారు. సమీకృత పాలనా ప్రాంగణంలో ఆయన జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యేలు విజయరమణారావు, మక్కాన్‌సింగ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో అవసరమైన చోట్ల ఎత్తిపోతల పథకాల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. పెద్దపల్లి, మంథని పట్టణాల్లో సమీకృత ఆర్డీవో భవనాల నిర్మాణానికి స్థల సేకరణ జరపాలని కలెక్టర్‌ను ఆదేశించారు. మంథనిలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు. జిల్లా అధికారులు, సిబ్బంది ఆహ్లాదం కోసం రిక్రియేషన్ క్లబ్ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. మంథని(గుంజపడుగు, వెంకటాపూర్)లోని గురుకుల పాఠశాలలను గోదావరిఖనిలో నిర్వహిస్తున్నారని, ఇకపై సమీకృత విద్యాలయాలను నిర్వహించడం ద్వారా మంథనిని ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చాలన్నారు. రామగుండంలో రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటుకు స్థలం సేకరించాలన్నారు. ధర్మారం మండలం నర్సింగాపూర్, ఖిలావనపర్తి గ్రామాల్లో సుమారు 600 ఎకరాల ప్రభుత్వ భూమిని అధికారులు సర్వే జరిపి, పేదలకు పంపిణీ చేయాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కోరారు. నియోజకవర్గంలో డీ-83, డీ-86 ఆయకట్టు స్థిరీకరణకు గతంలో సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్) సిద్ధం చేసిన పత్తిపాక-నర్సింగాపూర్ రిజర్వాయర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు కోరారు. గతంలో రూ. 1,500 కోట్ల మేర డీఎంఎఫ్‌టీ, సీఎస్ఆర్ నిధులు ఇతర జిల్లాలకు వెళ్లాయని, ఇకపై రామగుండానికే సింహభాగం కేటాయించాలని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ఠాగూర్ కోరారు. బండ్లవాగు ప్రాజెక్టు పూర్తి చేస్తే పాలకుర్తి-రామగుండం మండలాల్లో 45 వేల ఎకరాల మేర సాగునీటి లభ్యత ఉంటుందన్నారు. కలెక్టర్ ముజామిల్‌ఖాన్, సీపీ రెమారాజేశ్వరి, అదనపు కలెక్టర్లు అరుణశ్రీ, శ్యాంప్రసాద్‌లాల్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. శాఖల వారీగా సుదీర్ఘ చర్చ సమీక్షా సమావేశంలో వివిధ శాఖలపై సుదీర్ఘంగా చర్చించారు. నీటిపారుదల, మిషన్‌భగీరథ, గనులు, ఆర్‌అండ్‌బీ శాఖల పరిధిలో యుద్ధప్రాతిపదికన చేసే పనులపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఇసుక మాఫియాపై జిల్లా గనుల శాఖాధికారి సాయినాథ్‌ను 'శాఖాపరంగా మీ పాత్ర ఏమిట'ని మంత్రి ప్రశ్నించారు. దీంతో ఆయన గనుల నిర్వహణ టీఎస్ఎండీసీకి చెందినదని, తమ పరిధిలో లేదని సమాధానం ఇచ్చారు. వెంటనే స్పందించిన మంత్రి జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని కలెక్టర్‌ను ఆదేశించారు.

# తుది దశకు ఓరియంట్ 'గుర్తింపు' ఎన్నికల పక్రియ




కాసిపేట, : మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ గుర్తింపు సంఘం ఎన్నికల కోసం ఏర్పాట్లు తుది దశకు చేరుతున్నాయి. ఈ మేరకు ఆదిలాబాద్ డిప్యూటీ లేబర్ కమిషనర్, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో దేవాపూర్ ఓరియంట్ కంపెనీకి సంబంధించి ప్రధాన ఐదు యూనియన్ల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఓరియంట్ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ఉద్యోగుల ఓటరు లిస్ట్‌ను యూనియన్లకు అందించారు. మొత్తం 270 మందితో కూడిన ఓటరు జాబితాను యూనియన్లకు అందించారు. 10 రోజుల్లో ఓటరు లి స్ట్‌పై అభ్యంతరాలుంటే దరఖాస్తులు అందించాలని యూనియన్లకు సూచించారు. ఓటరు లిస్ట్ ఫైనల్ చేసిన తర్వాత సమావేశం నిర్వహించి యూనియన్ల అభిప్రాయాలను తీసుకున్న తర్వాత గుర్తింపు సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను అధికారులు విడుదల చేసే అవకాశముంది. ఓరియంట్ కంపెనీకి సంబంధించి మొత్తం 10 యూనియన్లు ఉండగా, పోటీలో ఉండే ఐదు యూనియన్లు సమావేశంలో పాల్గొన్నాయి. ఇప్పటి వరకు నిర్వహించిన రెండు సమావేశాల్లో అన్ని అంశాలు చర్చించి.. శనివారం నిర్వహించిన మూడో సమావేశంలో ఓటరు లిస్ట్‌ను అందించారు. ఓటరు లిస్ట్ అభ్యంతరాలను పూర్తి చేశాక, ఫైనల్ చేసి ఎన్నికలను ప్రకటించే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో ఆయా యూనియన్ల నాయకులు ఏనుగు తిరుపతిరెడ్డి, సత్యపాల్‌రావు, సతీశ్ రెడ్డి, భీంరావు, సూరు పాల్గొన్నారు.


## అట్రాసిటీ కేసులను పరిష్కరించాలి

# బాధితులకు న్యాయం చేయాలి :కలెక్టర్

ఆసిఫాబాద్ : ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను తక్షణమే పరిషరించి, బాధితులకు న్యాయం చేయాలని కలెక్టర్ బోరడే హేమంత్ సహదేవరావు అన్నారు.

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్పీ సురేశ్‌కుమార్‌తో కలిసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో కలసి సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సంబంధిత శాఖల సమన్వయంతో తక్షణమే పరిషరించాలని సూచించారు. 2023లో కాగజ్‌నగర్ పోలీస్ సబ్ డివిజనల్ పరిధిలో 14 కేసులు, ఆసిఫాబాద్ పోలీస్ డివిజన్ పరిధిలో 10 కేసులు నమోదయ్యాయని తెలిపారు. వేగంగా విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. జిల్లా ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు మొత్తం 400 మంది బాధితులకు రూ. 2 కోట్ల 33 లక్షల 38 వేల 750లను పరిహారం కింద అందించినట్లు తెలిపారు. జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సజీవన్, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ డీఎస్పీలు వెంకటరమణ, కరుణాకర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సావిత్రి, మానిటరింగ్ కమిటీ సభ్యులు కేశవరావు, అశోక్, సిడాం అర్జు, గోపాల్, గణేశ్, గంగుబాయి, వెంకటి, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# అధ్యక్షా.. సమస్యలు పరిష్కరించాలి!



కరీంనగర్ :మరికొన్ని చోట్ల నత్తనడకన సాగుతున్నాయి. అపరిష్కృత సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. పాలకవర్గం ఏర్పడి నేటికి నాలుగేళ్లు పూర్తయింది. పాలకులు కౌన్సిల్ వేదికగా సమస్యలు ప్రస్తావించి గడువులోగా పరిష్కరించేలా చొరవ చూపించాలి. నగరంలో డంపింగ్‌యార్డు ప్రశ్నార్థకంగా మారింది. బయోమైనింగ్ ప్రక్రియ ఆగిపోవడంతో చెత్తంతా పేరుకుపోతుంది. నాలుగు నెలలుగా పొగ వస్తుండగా ఆ ప్రాంతవాసులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. చెత్తను తగ్గించేందుకు చర్యలు, కొత్త డంపింగ్‌యార్డు కోసం ప్రయత్నాలు చేయడంలేదు. రానున్న వేసవిలో మంటలు తీవ్రమయ్యే అవకాశముంది. నగరవ్యాప్తంగా నాలుగు నెలల కిందట రూ. 132 కోట్లతో ప్రారంభించిన రహదారులు, మురుగుకాలువ పనులు పలు చోట్ల పూర్తి చేయగా, మిగతా చోట్ల పెండింగ్‌లో ఉన్నాయి. రెండు నెలలుగా తవ్వి వదిలేయగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. స్తంభాలు ఉన్న చోట తొలగించకుండా మురుగుకాల్వలు వంకర టింకరగా నిర్మించారు.

# హాఫ్ సెంచరీతో మెరిసిన యశస్వీ, గోడలా నిలబడిన జురెల్.. రసపట్టులో రాంచీ టెస్టు

వైజాగ్, రాజ్‌కోట్ టెస్టుల్లో ఇంగ్లండ్ భరతం పట్టిన భారత జట్టు రాంచీ టెస్టులో తడబడింది. టాపార్డర్‌తో పాటు మిడిలార్డర్ వైఫల్యంతో ఆలౌట్ ప్రమాదంలో పడింది. ఓపెనర్ యశస్వీ జైస్వాల్(73) హాఫ్ సెంచరీతో కదం తొక్కినా మిగతా వాళ్లు చేతులెత్తేశారు. చివర్లో ధ్రువ్ జురెల్(30 నాటౌట్), కుల్దీప్ యాదవ్(17 నాటౌట్) అద్భుత పోరాటంతో జట్టును ఆదుకున్నారు. దాంతో, రెండో రోజు ఆట ముగిసే సరికి టీమిండియా 7 వికెట్ల నష్టానికి 219 రన్స్ చేసింది. ఇంకా తొలి ఇన్నింగ్స్‌లో రోహిత్ సేన 134 పరుగులు వెనకబడి ఉంది. ఇంగ్లండ్ యువ స్పిన్నర్లు షోయబ్ బషీర్ నాలుగు, టామ్ హర్ట్లే రెండు వికెట్లు పడగొట్టారు. రెండో రోజు తొలి సెషన్‌లోనే ఇంగ్లండ్‌ను ఆలౌట్ చేసిన భారత్‌కు ఆ ఆనందం ఎంతో సేపు నిలవలేదు. ఇన్నింగ్స్ మొదలెట్టిన కాసేపటికే కెప్టెన్ రోహిత్ శర్మ(2)ను అండర్సన్ వెనక్కి పంపాడు. ఆ తర్వాత యశస్వీ(73), శుభ్‌మన్ గిల్(38) ఆచితూచి ఆడి ఇన్నింగ్స్ నిర్మించారు. అయితే.. బషీర్ సూపర్ డెలివరీతో గిల్‌ను ఔట్ చేశాడు. ఆ కాసేపటికే రజత్ పాటిదార్(17), రవీంద్ర జడేజా(12)లు ఔటయ్యారు. సెంచరీ దిశగా దూసుకెళ్తున్న జైస్వాల్‌ను బౌల్డ్ చేసిన బషీర్ భారత్‌ను కోలుకోలేని దెబ్బ కొట్టాడు. రాజ్‌కోట్ టెస్టులో అదరగొట్టిన సర్ఫరాజ్ ఖాన్(14), రవిచంద్రన్ అశ్విన్(1)లు స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగారు. దాంతో, రెండో రోజే టీమిండియా ఆలౌట్ అయ్యేలా కనిపించింది. 177 పరుగులకే ఏడు వికెట్లు పడిన సమయంలో జురెల్, కుల్దీప్‌లు పట్టుదలగా ఆడారు. ఇంగ్లండ్ బౌలర్లను



సమర్థంగా ఎదుర్కొంటూ ఎనిమిదో వికెట్‌కు 42 పరుగులు జోడించారు. మూడో రోజు వీళ్లిద్దరూ ఎంత సేపు ఆడుతారు? ఇంగ్లండ్‌కు ఎంత ఆధిక్యం వస్తుంది? అనేది చూడాలి. టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న ఇంగ్లండ్‌ను అరంగేట్ర పేసర్ ఆకాశ్ దీప్ వణికించాడు. అతడి దెబ్బకు 112 పరుగులకే సగం వికెట్లు కోల్పోయిన ఇంగ్లండ్‌ను రూట్ ఆదుకున్నాడు. బెన్ ఫోక్స్(47), రాబిన్సన్(58)లతో కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. ఓవర్‌నైట్ స్కోర్ 302/7తో రెండో రోజు ఇన్నింగ్స్ ఆరంభించిన ఇంగ్లండ్ మరో 53 పరుగులు జోడించింది. పేసర్ ఓలీ రాబిన్సన్(58) కెరీర్‌లో తొలి హాఫ్ సెంచరీ బాదగా.. జో రూట్(122) నాటౌట్‌గా నిలిచాడు. జడేజా 4 వికెట్లు తీయడంతో ఇంగ్లండ్ 353 పరుగులకు ఆలౌటయ్యింది.

# హాకీ జట్టు చీఫ్ కోచ్ రాజీనామా.. గౌరవం లేదనే వైదొలిగిందా?

భారత మహిళల హాకీ జట్టుకు ఊహించని షాక్ తగిలింది. చీఫ్ కోచ్‌గా ఉన్న జన్నెకె స్కాప్‌మన్ శనివారం తన పదవికి రాజీనామా చేసింది.

భారత్‌లో మహిళలకు తగిన గౌరవం లేదంటూ సంచలన వ్యాఖ్యలు చేసిన రెండు రోజులకే ఆమె పదవి నుంచి వైగొలగడం గమనార్హం. 'భారత మహిళల సీనియర్ హాకీ జట్టు జట్ఉట చీఫ్ కోచ్ పదవి నుంచి వైదొలుగుతున్నా. హాకీ ఇండియా, సాయ్‌లకు ఒక నెల ముందస్తు నోటీస్ పంపిస్తున్నా. మార్చి 23వ తేదీన నా పదవి ముగుస్తుంది. నాకు రావాల్సిన బకాయిలను త్వరగా చెల్లించాలని కోరుతున్నా. భారత జట్టుతో తాను కొనసాగిన సమయం ఎప్పటికీ గుర్తుండిపోతుంది' అంటూ స్కాప్‌మన్ వెల్లడించింది. ఈ ఏడాది ఆగస్టు వరకు హాకీ ఇండియాతో కాంట్రాక్ట్ ఉంది. ప్యారిస్ ఒలింపిక్స్ తర్వాత 46 ఏండ్ల స్కాప్‌మన్ జట్టును వీడాల్సి ఉంది. కానీ, అనూహ్యంగా ఐదు నెలల ముందే ఆమె రాజీనామా సమర్పించింది.

నెదర్లాండ్స్‌కు చెందిన స్కాప్‌మన్ 2020 జనవరిలో అనలిటికల్ కోచ్‌గా భారత జట్టులో చేరింది. టోక్యో ఒలింపిక్స్ తర్వాత ఆమె చీఫ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టింది. స్కాప్‌మన్ ఆధ్వర్యంలో భారత జట్టు అద్భుత విజయాలు సాధించింది. 2022 ఆసియా కప్, కామన్‌వెల్త్ గేమ్స్‌లో కాంస్య పతకం నెగ్గింది. అంతేకాదు నిరుడు ఆసియా క్రీడల్లో కాంస్య పతకం గెలిచిన భారత జట్టు.. ఆసియా చాంపియన్స్ ట్రోఫీలో బంగారు పతకం కొల్లగొట్టింది. అయితే.. ప్రతిష్ఠాత్మకమైన ప్యారిస్ ఒలింపిక్స్



మాత్రం బెర్తు దక్కించుకోలేకపోయింది. వరుసగా ఆసియా గేమ్స్, ఎఫ్ఐహెచ్ ఒలింపిక్స్ క్వాలిఫయర్‌లో దారుణంగా విఫలమై విశ్వ క్రీడల బెర్తు దూరం చేసుకుంది.

ఆసియా క్రీడల్లో కాంస్య పతకం నెగ్గిన భారత జట్టు

అయినా సరే స్కాప్‌మన్‌ను కొనసాగించాలని హాకీ ఇండియా భావించింది. కానీ, ఆమె వారం క్రితం హాకీ ఇండియాపై తీవ్ర ఆరోపణలు చేసింది. తనను ఎవరూ గౌరవించడం లేదని, భారత్‌లో మహిళలకు తగిన ప్రాధాన్యం లేదని స్కాప్‌మన్ అంది. దాంతో, ఆమె కోచ్ పదవికి రాజీనామా చేసే చాన్స్ ఉందనే ఊహగానాలు వినిపించాయి. అనుకున్నట్టుగానే స్కాప్‌మన్ పదవి నుంచి వైదొలుగుతున్నట్టు ప్రకటించింది.

# పహల్గామ్‌లో మంచు వర్షాన్ని ఆస్వాదిస్తున్న సచిన్..

మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ ప్రస్తుతం కశ్మీర్ లో పర్యటిస్తున్నారు. కుటుంబంతో కలిసి తొలిసారి ఆయన కశ్మీర్‌లో పర్యటిస్తున్నారు.

ఈ సందర్భంగా అక్కడ ప్రముఖ పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తున్నారు. భార్య అంజలి, కుమార్తె సారాతో కలిసి హిల్ స్టేట్‌లో శీతల వాతావరణాన్ని ఆస్వాదిస్తూ తన విలువైన సమయాన్ని సరదాగా గడుపుతున్నారు. తాజాగా కశ్మీర్‌లోని హిల్ స్టేషన్ పహల్గామ్ ను సచిన్ సందర్శించారు. అక్కడ మంచు వర్షాన్ని ఆస్వాదించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను మాస్టర్ బ్లాస్టర్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. ప్రస్తుతం ఆ ఫొటోలు నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ పర్యటనలో సచిన్ పలు ప్రాంతాలను కూడా సందర్శిస్తున్నారు. ఈ క్రమంలో అక్కడి క్రికెట్ బ్యాట్‌ల తయారీ కేంద్రాన్ని కూడా సచిన్ విజిట్ చేశారు. కశ్మీర్‌లో మాత్రమే లభించే విల్లో చెట్టు టేకుతో తయారు చేసిన బ్యాట్లను ఆయన పరిశీలించారు. బ్యాట్ నాణ్యత, ఇతర అంశాలపై బ్యాట్ తయారీ కేంద్రం వారితో చర్చించారు. తన తొలి బ్యాట్ కశ్మీర్ విల్లోతో చేసిందేనని ఈ సందర్భంగా సచిన్ గుర్తు చేసుకున్నారు. తన సోదరి ఆ బ్యాట్‌ను బహుమతిగా ఇచ్చిందని చెప్పుకొచ్చారు.

అదేవిధంగా సచిన్.. జమ్మూ కాశ్మీర్‌లోని ఉరీ సెక్టార్‌లోని నియంత్రణ



రేఖపై చివరి పాయింట్ అయిన అమన్ సేతు వంతెనను కూడా సందర్శించారు. గంట పాటు అక్కడే ఉన్నారు. అమన్ సేతు సమీపంలోని కమాన్ పోస్ట్ వద్ద సైనికులతో కాసేపు ముచ్చటించారు. ఈ పర్యటనలో సచిన్ తన బ్యాట్‌కు పనిచెప్పారు. గుల్మార్గ్ లో గల్లీ క్రికెట్ ఆడారు. అక్కడి రోడ్డుపై స్థానికులతో కలిసి ఎంతో ఉత్సాహంగా బ్యాటింగ్ చేస్తూ సందడి చేశారు . తన కశ్మీర్ పర్యటనకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను ఇప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకుంటున్నారు.

# సర్ఫరాజ్ ఔట్.. రాంచీ టెస్టులో ఆశలన్నీ అతడిపైనే

రాంచీ టెస్టులో భారత జట్టు తడబడుతోంది. ఇంగ్లండ్ యువ స్పిన్నర్ల ధాటికి టీమిండియా పోరాడుతోంది. టీ సెషన్ తర్వాత టామ్ హర్ట్లే, షోయబ్ బషీర్‌లు విజృంభించడంతో టీమిండియా 177 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయింది.

ఓపెనర్ యశస్వీ జైస్వాల్(73) హాఫ్ సెంచరీతో రాణించినా మిగతా వాళ్లు విఫలమయ్యారు.

పీకల్లోతు కష్టాల్లో పడిన జట్టును ధ్రువ్ జురెల్(27 నాటౌట్), కుల్దీప్ యాదవ్(16 నాటౌట్) ఆదుకునే ప్రయత్నం చేస్తున్నారు. వీళ్లిద్దరూ ఎనిమిదో వికెట్‌కు 35 పరుగులు జోడించారు. ప్రస్తుతం స్కోర్.. 213/7 . ఇంకా తొలి ఇన్నింగ్స్‌లో రోహిత్ సేన 140 పరుగులు వెనకబడి ఉంది. రెండో రోజు మరో 6 ఓవర్ల ఆట మిగిలి ఉంది. ఆలోపు ఈ ఇద్దరూ ఔట్ కాకుండా ఉంటే భారత్ మంచి స్కోర్ చేయనుంది.

ఇంగ్లండ్‌ను 353కు ఆలౌట్ చేసిన భారత్‌కు శుభారంభం దక్కలేదు. కెప్టెన్ రోహిత్ శర్మ(2)ను అండర్సన్ వెనక్కి పంపాడు. ఆ తర్వాత యశస్వీ(73), శుభ్‌మన్ గిల్(38) ఆచితూచి ఆడి ఇన్నింగ్స్ నిర్మించారు. అయితే.. బషీర్ సూపర్ డెలివరీతో గిల్‌ను ఔట్ చేశాడు. ఆ కాసేపటికే రజత్ పాటిదార్(17), రవీంద్ర జడేజా(12)లు ఔటయ్యారు. రాజ్‌కోట్ టెస్టులో అదరగొట్టిన సర్ఫరాజ్ ఖాన్(14), రవిచంద్రన్ అశ్విన్(1)లు




స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగారు. జో రూట్ స్లిప్‌లో అద్భుత క్యాచ్ పట్టడంతో క్రీజులో కుదురుకున్నట్టే కనిపించిన ఔటయ్యాడు. ఆ కాసేపటికే అశ్విన్ ఎల్బీగా వెనుదిరిగాడు.

ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఇన్నింగ్స్ ఆరంభించిన ఇంగ్లండ్ మరో 53 పరుగులు జోడించింది. పేసర్ ఓలీ రాబిన్సన్(58) హాఫ్ సెంచరీ బాదగా.. జో రూట్(122) నాటౌట్‌గా నిలిచాడు. జడేజా 4 వికెట్లు తీయడంతో ఇంగ్లండ్ 353 పరుగులకు ఆలౌటయ్యింది. ఒక దశలో ఐదు వికెట్లు కోల్పోయిన ఆ జట్టు రూట్ సెంచరీ, బెన్ ఫోక్స్(47), రాబిన్సన్(58) దంచికొట్టడంతో పటిష్ట స్థితిలో నిలిచింది.

# హైదరాబాద్‌లో సెలబ్రెటీ క్రికెట్ లీగ్.. ముస్తాబవుతున్న ఉప్పల్ స్టేడియం

హైదరాబాద్, ఆట ప్రతినిధి: సెలబ్రెటీ క్రికెట్ లీగ్ (సీసీఎల్)కు ఆతిథ్యమిచ్చేందుకు ఉప్పల్ స్టేడియం ముస్తాబవుతున్నదని హైదరాబాద్ క్రికెటస్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు వెల్లడించారు. ఈ లీగ్ తొలి అంచె పోటీలు షార్జాలో జరుగుతుండగా.. వచ్చే నెల 1 నుంచి 3 వరకు రెండో అంచె మ్యాచ్‌లకు హైదరాబాద్ వేదిక కానుంది. ఈ లీగ్‌లో టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్, సాండిల్‌వుడ్‌కు చెందిన పలువురు సినీ ప్రముఖులు పాల్గొననున్నారు. ఈ మ్యాచ్‌లకు కళాశాల విద్యార్థులను ఉచితంగా అనుమతిస్తామని హెచ్‌సీఏ అధ్యక్షుడు తెలిపారు. ప్రతి రోజు 10 వేల మంది కాలేజీ విద్యార్థులకు ఉచిత ప్రవేశం కల్పిస్తామని వెల్లడించారు. ఆసక్తి గల కళాశాలల యాజమాన్యం హెచ్‌సీఏను సంప్రదించాలని పేర్కొన్నారు. లీగ్‌లో




భాగంగా హైదరాబాద్‌లో మొత్తం 6 మ్యాచ్‌లు జరగనున్నాయి. తెలుగు వారియర్స్ జట్టుకు అక్కినేని అఖిల్ సారథిగా వ్యవహరిస్తున్నాడు.

# సూపర్ క్యాచ్ అందుకున్న జురెల్..

రాంచీ: ఇంగ్లండ్‌తో జరుగుతున్న నాలుగవ టెస్టులో.. వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ అద్భుతమైన క్యాచ్ అందుకున్నాడు. జడేజా వేసిన బౌలింగ్‌లో.. బ్యాటర్ రాబిన్‌సన్ రివర్స్ స్వీప్ షాట్ ఆడాడు. అయితే ఆఫ్‌లైన్‌లో పడ్డ బంతి.. రాబిన్‌సన్ గ్లౌజ్‌కు తగిలి కీపర్ చేతుల్లోకి వెళ్లింది. వేగంగా ప్రయాణిస్తున్న ఆ బంతిని కీపర్ ధ్రువ్ జురెల్ అంతే వేగంగా అందుకున్నారు. రెండో రోజు ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌ను బ్రేక్ చేయడంలో ఈ క్యాచ్ కీలకంగా మారింది. ఆ తర్వాత ఆ ఓవర్‌లోనే బాషర్ ఔటయ్యాడు. ఇక ఈ మ్యాచ్‌లో జడేజా నాలుగు వికెట్లు తీసేశాడు. జురెల్ అందుకున్న క్యాచ్‌కు సంబంధించిన వీడియోను బీసీసీఐ ట్వీట్ చేసింది.ఆ వీడియోను వీక్షించండి.




# ఉత్కంఠభరిత మ్యాచ్‌లో ముంబై సంచలన విజయం..!

-2024 ఎ మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్ -2024) రెండో ఎడిషన్ ప్రారంభ మ్యాచ్ హోరాహోరీ సాగింది. ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్ మధ్య జరిగిన మ్యాచ్ అద్యంతం ఉత్కంఠ భరితంగా సాగింది.

చివరి బంతి వరకు నువ్వా.. నేనా.. అన్నట్లు సాగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుపై ముంబై ఇండియన్స్ నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది.

తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్దేశించిన 172 పరుగుల విజయ లక్ష్యాన్ని ముంబై ఇండియన్స్ సరిగ్గా 20 ఓవర్లలో పూర్తి చేసింది. చివరి ఓవర్‌లో ముంబై ఇండియన్స్ గెలవడానికి 12 పరుగులు అవసరం. కాగా, ఎలీస్ క్యాప్సీ వేసిన ఈ ఓవర్‌లో ముంబై ఇండియన్స్ రెండు వికెట్లు కోల్పోవడంతో మ్యాచ్ ఉత్కంఠకు దారి తీసింది. చివరి బంతిని సజన సిక్సర్ గా మలవడంతో ముంబై ఇండియన్స్ విజయం సాధించింది. ముంబై ఇండియన్స్ సారధి హర్మన్ ప్రీత్ కౌర్ (55), యస్తికా భాటియా 57 పరుగులు చేశారు. నాట్ స్కివెర్ 19, అమెలియా కెర్ 24 పరుగులు చేశారు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లు అరుంధతీ రెడ్డి రెండు, ఎలిస్ కాప్సీ రెండు, మరిజన్నె, షికా పాండే





చెరో వికెట్ తీశారు.

తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు 20 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 171 పరుగులు చేసింది. ఎలీస్ కాప్సే 75 పరుగులు, ఓపెనర్ కం సారధి మెగ్ లానింగ్ 31 పరుగులు, జెమీమా రోడ్రిగ్స్ 42 పరుగులు చేశారు. మరిజన్నె కాప్ వేగంగా తొమ్మిది బంతుల్లో మూడు ఫోర్లతో కలిపి 16 పరుగులు చేశారు. ముంబై ఇండియన్స్ బౌలర్లు నాట్ స్కివెర్ బ్రంట్, అమేలియా కేర్ రెండేసీ వికెట్లు, షబ్నిమ్ ఇస్మాయిల్ ఒక వికెట్ తీసుకున్నారు.

# డబ్ల్యూపీఎల్‌లో ముంబై బోణీ.. ఢిల్లీపై ఉత్కంఠ విజయం

అట్టహాసంగా ప్రారంభమైన మహిళల ప్రీమియర్ లీగ్‌లో డిఫెండింగ్ చాంపియన్ ముంబై ఇండియన్స్ బోణీ కొట్టింది. అతిరథ మహారథుల మధ్య ప్రారంభమైన డబ్ల్యూపీఎల్ రెండో సీజన్‌లో హర్మన్‌ప్రీత్ సారథ్యంలోని ముంబై చివరి బంతికి సిక్సర్ బాది శుభారంభం చేసింది.

బెంగళూరు: డిఫెండింగ్ చాంపియన్ ముంబై ఇండియన్స్ డబ్ల్యూపీఎల్ రెండో సీజన్‌లో తొలి విజయం నమోదు చేసుకుంది. నిరుడు జరిగిన తొలి సీజన్‌కు మంచి ప్రేక్షకాదరణ దక్కడంతో.. ఈ సారి నిర్వాహకులు అంతకుమించిన రీతిలో ఆరంభ వేడుకలు నిర్వహించారు. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొలి పోరులో హర్మన్‌ప్రీత్ సారథ్యంలోని ముంబై ఇండియన్స్ 4 వికెట్ల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌పై విజయం సాధించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ.. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. అలీస్ కాప్సీ (75బీ 8 ఫోర్లు, 3 సిక్సర్లు) అర్ధశతకంతో ఆకట్టుకోగా.. జెమీమా రోడ్రిగ్స్ (24 బంతుల్లో 42బీ 5 ఫోర్లు, 2 సిక్సర్లు) దంచికొట్టింది. ముంబై బౌలర్లలో స్కీవర్ బ్రంట్, అమెలియా కెర్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. అనంతరం లక్ష్యఛేదనలో ముంబై 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 173 పరుగులు చేసింది. చివరి బంతికి 5 పరుగులు చేయాల్సి ఉండగా.. సంజన సిక్సర్ కొట్టి ముంబైని గెలిపించింది. ఢిల్లీ బౌలర్లలో హైదరాబాదీ పేసర్ అరుంధతి రెడ్డి, కాప్సీ చెరో 2 వికెట్లు ఖాతాలో వేసుకున్నారు. లీగ్‌లో భాగంగా శనివారం యూపీ వారియర్స్‌తో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు అమీతుమీ తేల్చుకోనుంది.



అట్టహాసంగా..

మ్యాచ్ ఆరంభానికి ముందు.. నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను కట్టపడేశాయి. బాలీవుడ్ బాద్‌షా షారుక్ ఖాన్, షాహిద్‌కపూర్, సిద్ధార్థ్ మల్హోత్రా, కార్తిక్ ఆర్యన్, టైగర్ ష్రాఫ్ ప్రదర్శనలతో స్టేడియం హోరెత్తింది. అనంతరం ఐదుగురు కెప్టెన్లు ప్రత్యేక వాహనాల్లో స్టేజి మీదకు చేరుకోగా.. చివరగా వచ్చిన ముంబై ఇండియన్స్ సారథి హర్మన్‌ప్రీత్ కౌర్ ట్రోఫీని తీసుకువచ్చింది. ఈ క్రమంలో కెప్టెన్‌లతో షారుక్‌ఖాన్ చేసిన డ్యాన్స్ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి జై షా, ఐపీఎల్ చైర్మన్ అరున్ ధుమాల్, రాజీవ్ శుక్లా తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త స్కోర్లు

ఢిల్లీ: 171/5 (కాప్సీ 75, జెమీమా 42బీ స్కీవర్ బ్రంట్ 2/33), ముంబై: 20 ఓవర్లలో 173/6 (యస్తిక 57, హర్మన్ 55బీ కాప్సీ 2/23).

# ఇషాన్ కిషన్-శ్రేయాస్ అయ్యర్‌లకు బీసీసీఐ భారీ షాక్..

2023-24 సీజన్ కోసం BCCI సెంట్రల్ కాంట్రాక్ట్‌లకు లోబడి ఉన్న ఆటగాళ్ల జాబితాను మరికొన్ని రోజుల్లో ప్రకటించే అవకాశం ఉంది. అయితే, పదేపదే హెచ్చరించినా రంజీ ట్రోఫీ ఆడనందుకు శిక్షగా ఇషాన్ కిషన్, శ్రేయాస్ అయ్యర్‌లను ఈ జాబితా నుంచి మినహాయించాలని నిర్ణయించారు. టీమ్ ఇండియా యువ క్రికెటర్లు ఇషాన్ కిషన్, శ్రేయాస్ అయ్యర్ టైమింగ్ సరిగా లేదని చెప్పొచ్చు. ఈ ఏడాది ప్రారంభంలో దక్షిణాఫ్రికాతో సిరీస్‌కు దూరమైనప్పటి నుంచి కిషన్ భారత్ తరపున ఆడలేదు. మరోవైపు, ఇంగ్లండ్‌తో జరిగే చివరి మూడు టెస్టు మ్యాచ్‌ల కోసం భారత జట్టు నుంచి అయ్యర్‌ను తొలగించారు. ఇషాన్ కిషన్-శ్రేయాస్ అయ్యర్ దేశవాళీ రెడ్ బాల్ టోర్నమెంట్ ఆడాలని BCCI ఆదేశించినప్పటికీ, ఇద్దరు బ్యాట్స్‌మెన్ రంజీ ట్రోఫీలో ఆడలేదు. ఇప్పుడు దీనికి ఈ ఇద్దరు భారతీయ స్టార్లు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. నివేదిక ప్రకారం, 2023-24 సీజన్‌కు సంబంధించి బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్‌లకు లోబడి ఉన్న ఆటగాళ్ల జాబితాను బీసీసీఐ మరికొద్ది రోజుల్లో ప్రకటించే అవకాశం ఉంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**